



# విజయభాను







విశాఖపట్నం, బుధవారం 02-10-2019 | VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 20 పేజీలు : 8 వెల : 1 రూపాయి





## అట్రాసిటీ కేసులో తక్షణ అరెస్టు

### సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు సంచలనం నిర్ణయం తీసుకుంది. ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసుల్లో 2018లో ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకుంది. గతేడాది మార్చి 20న ఇచ్చిన తీర్పు పునఃసమీక్ష కోరుతూ కేంద్రం దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించిన సర్వోన్నత న్యాయస్థానం.. గత ఉత్తర్వులను

తరువాయి 2లో..



## ఎన్ఆర్‌సీని రూపొందిస్తాం

కోల్‌కతా: జాతీయ పౌర పట్టికను (ఎన్ఆర్‌సీ) దేశమంతా రూపొందిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. చట్టవిరుద్ధంగా దేశంలో నివసిస్తున్న వారిని తరిమే వరకూ ఊరుకోబోమని తేల్చి చెప్పారు. మంగళవారం ఆయన కోలకతాలో దుర్గ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఎన్ఆర్ సీని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ వ్యతిరేకించినా భాజపా దాన్ని అమలు చేసి తీరుతుందని ఉద్ఘాటించారు. బంగాల్లో ఉంటున్న విదేశీయుల

తరువాయి 2లో..

## ప్రభుత్వ పథకాలు
## చరిత్రలో నిలిచిపోవాలి

- ఉగాది నాటికి ఇళ్ల పట్టాలు
- గ్రామ సచివాలయ ఖాళీ భర్తీ చేయాలి
- ప్రతీ ఆడబిడ్డ డిగ్రీ వరకు చదవాలి
- స్పందనపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష



అమరావతి: సొంతంగా ఆటోలు, కార్లు నడుపుకుంటున్న వారికి వైఎస్సార్ వాహనమిత్ర పథకం ద్వారా రూ.10వేలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. అక్టోబరు 4న ఏలూరులో ఆటో డ్రైవర్లకు నగదును పంపిణీ చేయడం ద్వారా పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం తెలిపారు. అదే రోజున మంత్రులు, కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాల్లో ఈ పథకం మంజూరు పత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు స్పందన కార్యక్రమంపై సమీక్షలో భాగంగా మంగళవారం సీఎం వైఎస్ జగన్ కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఈ డబ్బు అంతా అన్ ఇన్‌కంబర్డ్ ఖాతాల్లో ఉండేలా చూడాలని ఆదేశించారు. వాహన మిత్రకు ఇప్పటివరకు వచ్చిన అప్లికేషన్లు 1,75,309 కాగా.. ఇప్పటికే 1,64,295 వినతులను మంజూరు చేసినట్లు ప్రభుత్వం తేల్చింది. కాగా సమీక్షలో భాగంగా కలెక్టర్లకు, అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు.

**గ్రామ సచివాలయాలపై సమీక్ష..**

గ్రామ వాలంటీర్లుగా ఉన్నవారు గ్రామ సచివాలయ ఉద్యోగాలకు రాసి, ఎంపికై ఉండొచ్చు. ఖాళీ అయిన చోట్ల వారిని భర్తీ చేయాలి. అవసరమైన చోట అర్హతలను తగ్గించే అవకాశాలను పరిశీ

తరువాయి 2లో..

## కొత్త మద్యం పాలసీ అమలు

### మద్యం షాపులు 20 శాతానికి తగ్గింపు
### అమ్మకాల వేళల్లో మార్పులు
### ఎమ్మార్పీ ఉల్లంఘన, బెల్ట్‌షాపులపై ఉక్కుపాదం
### దశలవారీగా మద్యనిషేధం అమలు



అమరావతి: రాష్ట్రంలో మంగళవారం నుంచి నూతన మద్యం పాలసీ అమల్లోకి వచ్చింది. మద్య పాన నిషేధ సంస్కరణలు అమల్లో భాగంగా.. రాష్ట్ర వ్యాప్తంగా మద్యం షాపుల ను ప్రభుత్వం 20శాతం తగ్గించింది. లిక్కర్ అమ్మకాల వేళల్లోనూ మార్పులు చేసింది. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటలవరకూ మాత్రమే మద్యం అమ్మకాలు జరపాలని నిబంధన విధించింది. అలాగే ఎమ్మార్పీ ఉల్లం ఘన, బెల్ట్‌షాపుల ఏర్పా టుపై ఉక్కపాదం మోపింది. గ్రామాల్లో మద్యం మహమ్మారిని నిర్మూలించేందుకు గ్రామ, వార్డు సచి వాలయాల్లో 14,944 మంది మహిళా కానిస్టేబుళ్లను నియమించింది. కొత్త లిక్కర్ పాలసీలో భాగంగా నేటినుంచి ప్రభుత్వ అధీనంలోనే మద్యం అమ్మ కాలు జరుగుతున్నాయి. ఇందులో

తరువాయి 2లో..


## జగన్ ఒక్కడిగా వచ్చాడు..
## ఒక్కడిగా నడిపించాడు..

- అధికారమే శాశ్వతం అనుకోవద్దు
- మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్



అమరావతి: రివర్స్ టెండరింగ్‌తో ఇంత భారీ తేడా వస్తుందని ఊహించ లేదు.. ఆశ్చర్యపోయాను అన్నారు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్. మంగళవారం ఇక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిజాయతీగా పని చేసేందుకు ప్రయత్నిస్తుందని ప్రశంసించారు. ఏ పని ఇచ్చినా జ్యూడిషియల్‌గా ఫాలో అప్ చేసి ఇస్తుండటం మంచి పరిణామం అన్నారు. మేఘా కృష్ణా రెడ్డి కంపెనీ

తరువాయి 2లో..



## వృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..

### డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి



విజయనగరం: వయో వృద్ధుల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయనగరం జిల్లా ఏరియా ఆసుపత్రిలో వృద్ధుల వార్డును డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధులకు అన్ని విధాలుగా చేయూతనందించే దిశగా చర్యలను చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వం ఇస్తున్న పింఛను

తరువాయి 2లో..

## కోర్టులో లొంగిపోయిన కోడెల శివరాం

గుంటూరు : టీడీపీ దివంగత నేత, ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు కుమారుడు కోడెల శివరాం మంగళవారం కోర్టు ఎదుట లొంగిపోయారు. కోడెల పదవిలో ఉండగా కే ట్యాక్స్ పేరిట శివరాం కబ్జాలు, బెదిరింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయనపై వివిధ పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఐదు కేసుల విషయమై తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోడెల శివరాం హైకోర్టును ఆశ్రయించారు.

# మార్కెండేయ కోలాట గ్రూపుకి చీరలు వితరణ



పరవాడ : పరవాడ మండలము పెదముషిడి వాడ గ్రామంలో గల మార్కెండేయ కోలాట గ్రూపుకి చెందిన మహిళలకు అదే గ్రామానికి చెందిన టీడీపీ మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు యలమర్తి బుజ్జి (లెజండ్) ఆర్ధిక సహాయంతో చీరలను మంగళవారము పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బుజ్జి హాజరై ఆయన చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈయన గతంలో కూడా మహిళలకు భజన చిడతలు, క్రీడాకారులుకు కబడ్డీ దుస్తులును పంపిణీ చేశారు.

ఇటువంటి కార్యక్రమా లును ప్రోత్సహిస్తున్న యలమర్తి అచ్యుతరావు (బుజ్జి) పట్ల పలువురు ప్రశంసలు జల్లు కురిపించారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## తవ్వవానిపాలెం గ్రామంలో
# వైభవంగా భవానీ అంబలం పూజ



సబ్బవరం : మండలంలోని తవ్వవానిపాలెం గ్రామంలోని దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకుని సోమవారం రాత్రి వైభవంగా భవాని అంబలం పూజ జరిగింది. ఆ గ్రామం గురు భవానీ పెనగంటి రామసత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ అంబలం పూజ నిర్వహించారు. ఈ గ్రామంలో ప్రతీ ఏటా అత్యధిక సంఖ్యలో భవానీ మాలలు వేసి ఉదయం సాయంత్రం దసరా ఉత్సవాల్లో భాగంగా అంబలం పూజ నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా భారీ అంబలం పూజ నిర్వహించారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుండి సుమారు 500 మంది భవానీలు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆ గ్రామమంతా జై భవానీ శరణుఘోషతో మారుమ్రోగింది. అనంతరం గ్రామంలో భవానీలు గురుభవానీ పి.రామసత్యనారాయణ తొమ్మిది పీఠాల గురుభవానీలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. తరువాత ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురుభవానీలు బొకం రమణ, సూర్య నారాయణ, అత్యధిక సంఖ్యలో భవానీలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్‌యార్డ్ వంతెనపై
# భారీ వాహనాల రాకపోకలకు బ్రేక్




భారీ వాహనాలను నిలుపుదల చేస్తూ బోర్డులను ఏర్పాటు చేసిన దృశ్యం

గాజువాక : నేవల్‌డాక్‌యార్డ్ సమాంతర వంతెన(సర్దార్ వల్లభాయ్‌పటేల్) పై బస్సులు, లారీలు తదితర భారీ వాహనాల రాకపోకలు మంగళవారం నుంచి నిలుపుదల చేస్తున్నట్లు విశాఖపట్నం పోర్టు యాజమాన్యం ఒక ప్రకటన ద్వారా తెలిపింది. ఇందుకు సంబంధించిన బోర్డులను విశాఖపట్నం పోర్టుట్రస్టు ఏర్పాటు చేసింది. ద్విచక్ర, ఆటోలు, కార్లు చిన్నవాహనాలు తప్ప, మిగిలిన వాహనాలు రాకపోకలను చేయకూడదని పోర్టు యాజమాన్యం తెలిపింది. డాక్‌యార్డ్ బ్రిడ్జ్‌మీదుగా బస్సులలో ప్రయాణించే వారు, ముఖ్యంగా విజయనగరం గేట్‌వద్ద దిగేవారు ఈ విషయాన్ని గమనించాలని, బస్ ప్రయాణానికి బదులు మరో ప్రత్యామ్నాయాన్ని చూసుకోవాలని పోర్టు సంస్థ ప్రతినిధి కె.యస్.కుమార్ ఒక ప్రకట ద్వారా తెలిపారు. గతంలో బ్రిడ్జ్ పనితీరును నిపుణులచేత పరీక్షించగా, అది భారీ వాహనాలు రాకపోకలకు అనువుగా లేదని తేల్చారని, ఒకవేళ రాకపోకలకు భారీ వాహనాలకు అనుమతిస్తే ప్రమాదం జరగవచ్చునని నిపుణుల కమిటీ తెల్పిందని దీంతో ఈ నిర్ణయాన్ని తీసుకోవలసి వచ్చిందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రతీ ఒక్కరూ గమనించాలని కోరారు.

## నేడు ఆర్టికల్ 370 రద్దు మరియు కాశ్మీర్ సమస్యపై
# అవగాహన సదస్సు

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రత్తిపాడు బార్ అసోసియేషన్,అల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు), ఏపియూటిఎఫ్ మరియు ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం (ఏపిసియల్ ఏ) ఆధ్వర్యంలో నేడు(బుధవారం) ఉదయం 10 గంటలకు ప్రత్తిపాడు కోర్టు ఎదురుగా గల నైపుణ్య డిగ్రీ కాలేజ్ నందు ఆర్టికల్ 370రద్దు మరియు కాశ్మీర్ సమస్య''లపై అవగాహన సదస్సు నిర్వహించబడుతుంది కావున ఈ సదస్సులో ఎమ్మెల్సీ ఇళ్ల. వెంకటేశ్వర రావు,ఏపిసియల్ ఏ రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి. సురేష్ కుమార్,సిపిఐయమ్ యల్ రాష్ట్ర కార్యదర్శి బుగత. బంగార్రావు మరియు సినీయర్ న్యాయవాది సయ్యద్ సోలార్ లు పాల్గొని ప్రసంగించెదరు కావున ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు అందరూ పాల్గొని సదస్సును విజయవంతం చేయ వలసినదిగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బుగత. శివ,న్యాయవాది ఆకాశపు.మల్లేశ్వరరావు కోరారు.

# అప్పన్నను దర్శించుకున్న భారత జట్టు క్రికెట్ కోచ్ రవిశాస్త్రి



సింహాచలం: సింహగిరిపై వేంచేసి ఉన్న సింహాద్రి అప్పన్నని భారత జట్టు క్రికెట్ కోచ్ రావిశాస్త్రి మంగళవారంర్శించుకున్నారు సింహగిరికి చేరుకున్న వీరికి సింహాచలం దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఎం.వెంకటేశ్వరరావు మేలతాలములు మంగళ వాయిద్యాల నడుమఘనస్వాగతం పలకగా అర్చకస్వాములు ఆహ్వానం పలికారు. కప్పస్థంభం ఆలింగనం అనంతరం స్వామి వారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నేడు చీపురుపల్లిలో సచివాలయం భవనం ప్రారంభం
### ముఖ్యఅతిథిలుగా ఎంపి, ఎమ్మెల్యే హాజరు
### నాయకులు, కార్యకర్తలకు బురదరాజు పిలుపు



పరవాడ :మండలములో మెదటి సచివాలయం కార్యలయం చీపురుపల్లిలో నేడు ప్రారంభం అవుతుందనీ, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎంపి సత్యవతిమ్మ, ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, వైసిపిరాష్టసిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, వైసిపి జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్కరాము నాయుడు, మండలపార్టిప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు హజరుఅవుతారనీ వైసిపికన్వీనర్ బురదరాజు మంగళవారము ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి మండలములో గలనాయకులు, కార్యకర్తలు అదికసంఖ్యలో పోల్గోనీ విజయ వంతము చేయాలనీ బురదరాజు కోరారు.



అనకాపల్లి : స్దానిక నూకాంబిక అమ్మవారికి 153 గ్రాముల బంగారు చెవి దిద్దులు అందజేశారు. బెంగుళూరు పట్టణానికి చెందిన శ్రీనివాస వెంకటబాబూ భార్య సరితాదేవి దేవి శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా అమ్మవారిని మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం ఈ చెవి దిద్దులను ఆలయ కార్య నిర్వాహణాధికారికి అందజేశారు. ఈ సందర్బంగా విరాళ దాతలు వెంకట బాబు భార్య సరితాకు ప్రసాదం, అమ్మవారి ఫోటోను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుకను అందుబాటులోనికి తేవాలని...భవననిర్మాణ కార్మికులను ఆదుకోవాలి



సింథియా: ఇసుకను అందుబాటులోనికి తీసుకురావాలని, పనిలేక ఇబ్బందులు పడుతున్న భవననిర్మాణ కార్మికులను తక్షణమే వైకాపా ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం మల్కాపురం జోన్ సి.ఐ.టి.యు ప్రతినిధుల ఆద్వర్యంలో విశాఖ అర్భన్ ములగాడ మండల తాహాశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ములగాడ మండల తాహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్‌ని కలిసి సమస్యను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సంధర్భంగా మల్కాపురం జోన్ సి.ఐ.టి.యు. ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన విదాన ఇసుక పాలసీ తీసుకోస్తామని నాలుగు నెలలు గడిచిన ఇంతవరకు కార్యరూపందాల్చలేదని మండిపడ్డారు. దీని వలన ఇసుక అందుబాటులోకి రాకపోవడంతో భవననిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదనలను వ్యక్తం చేశారు. తక్షణమే భవననిర్మాణ కార్మికులు ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపోయిన పనిదినాలకు నష్టపరిహారంగా ప్రతీ ఒక్క భవననిర్మాణ కార్మికుడికి రూ. 10వేలును అందజేయాలని డిమాండ్ చేసారు. అలాగే వినియోగదారునికి ఇసుకను సరసమైన ధరకు అందించాలని, స్టాక్‌పోయింట్లను పెంచి ఇసుక సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు మల్కాపురం జోన్ ప్రతినిధులు జమ్మురామునాయుడు, యం.ఆది నారాయణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు భవననిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక కొరతతో అర్ధాకలితో అలమటిస్తున్న
# భవన నిర్మాణ కార్మికులు

### ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉంచాలి : సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము

అచ్యుతాపురం : ఇసుక కొరతతో నాలుగు నెలలు నుండి పనులు లేక అర్ధాకలితో అలమటిస్తున్న భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవా లని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలో హరిపాలెం, దోసూరు ,పూడిమడక గ్రామాలలో భవన నిర్మాణ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడారు . ఇసుక లేక పనులు లేక భవన నిర్మాణ కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఇసుక ధరను తగ్గించి, ఇసుక రిచ్ లను పెంచి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇసుక సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘ నాయకులు నాయుడు, రమేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ప్రభుత్వ పథకాలు చరిత్రలో నిలిచిపోవాలి

లించాలి. ఇంటర్మీడియట్‌ను అర్హతగా పరిగణిస్తే ఇక్కడ భర్తీ అయ్యే అవకాశాలు ఉంటాయి. అక్టోబరు 15 నుంచి మొత్తం వాలంటీర్ల నియామకం జరగాలి. ఖాళీ అన్న మాట నాకు వినిపించకూడదు. వాలంటీర్ పోస్టు ఖాళీగా ఉంటే.. ప్రయోజనాలు నెరవేరవు. చివరి స్థాయిలో అనుసంధానం నిలిచిపోతుంది. క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి వాలంటీర్ల ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీచేయాలి.

కంటివెలుగుపై సమీక్ష

కంటివెలుగు కింద ప్రభుత్వ స్కూళ్లే కాదు, ప్రైవేటు స్కూళ్లలో చదువుకున్న విద్యార్థులు కూడా కవర్‌కావాలి. డేటాను కూడా సిద్ధంచేయాలి. కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడానికి 42,360 ఆశా వర్కర్లు, 62,500 మంది టీచర్లు, 14వేల మంది ఏఎన్ఎంలు, 14వేలమంది పబ్లిక్ హెల్త్ స్టాఫ్ శిక్షణ పొందుతున్నారు. స్కూలు వారీగా సూక్ష్మస్థాయి ప్రణాళిక తయారు చేస్తున్నాం. అక్టోబరు 10 నుంచి 16 వరకు అన్ని ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు స్క్రీనింగ్ వారికి చికిత్స అందించే కార్యక్రమం నవంబరు 1 నుంచి డిసెంబరు 31వరకూ అమలు.

మహిళ్లలో పౌష్టికాహారలోపం, రక్తహీనతపై దృష్టి

గ్రామ వాలంటీర్ల ద్వారా వీరిని పరీక్షించే కార్యక్రమాన్ని చేపట్టాలి. అంగన్‌వాడీ కేంద్రాల్లో స్క్రీనింగ్ చేయమని చెప్పాం. ఈ నెలాఖరు నాటికి ఈ ప్రక్రియ పూర్తికావాలి. ఈ సమస్యకు కచ్చితంగా పరిష్కారం చూపాలి. పిల్లల్లో పౌష్టికాహారం కోసం గతంలో ఇచ్చే రూ.8లను రూ.18ల వరకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. అలాగే తల్లులకూ మంచి ఆహారం అందించడానికి ఎంతైనా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. గర్భంతో ఉన్న మహిళలను, పిల్లల తల్లులను మనం బాగా చూసుకోవాల్సిన అవసరం ఉంది. వీరికి రోజుకు రూ.50లు ఖర్చుచేసి మంచి ఆహారం ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాం. గ్రామ వాలంటీర్ల భాగస్వామ్యం తీసుకోండి. తమకు కేటాయించిన కుటుంబాల్లోని ప్రతి చిన్నపిల్లల కుటుంబానికి, గర్భంతో ఉన్న మహిళలకు, చిన్నపిల్లలకు ఈ కార్యక్రమం గురించి చెప్పాల్సి ఉంది. అంగన్ వాడీ కేంద్రాల్లో వీరి వివరాలను పొందుపరచాలి. ప్రతి ఆడపిల్ల డిగ్రీ వరకు చదవాలి. 21 ఏళు నిండిన తరువాతనే ఆడపిల్ల పెళ్లిచేసుకోవాలన్న ప్రచారం బాగా వెళ్లాలి.

సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్..

రాష్ట్రస్థాయి సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలి. కనీసం నలుగురు సీనియర్ సిటిజన్స్ ఈ కౌన్సిల్‌లో ఉంటారు. కనీసం నెలకోసారి మాతో వీరు సమావేశం అవుతారు. అదే రీతిలో జిల్లాల స్థాయిలో కూడా ఈ కౌన్సిల్స్ ఏర్పాటవుతాయి. ప్రతి ఒక్కరు కూడా సీనియర్ సిటిజన్స్ అవుతారు. మనం వాళ్లని సరిగ్గా చూసుకోకపోతే.. రేపు మనల్ని చూసుకునేవాళ్లు ఉండరు. సీనియర్ సిటిజన్స్‌ను సరిగ్గా చూసుకునే కార్యక్రమాలు చేయాలి. వారికి చేయాల్సినదంతా చేయాలి.

ఉగాది నాటికి ఇళ్ళపట్టాలు..

ఇప్పటివరకూ 17,34,817 మంది లబ్దిదారుల గుర్తిచాం. మిగిలిన దరఖాస్తుల పరిశీలన కూడా త్వరలోనే అధికారులు పూర్తిచేస్తామన్నారు. గ్రామాల వారీగా జాబితాను తయారు చేయాలి. ఈ జాబితాను గ్రామ సచివాలయాల బోర్డుల్లో ఉంచాలి. పట్టా ఇవ్వడమే కాదు, ఆ భూమి ఎక్కడుందో లబ్ధిదారునికి చూపించాలి. దేశంలో ఎప్పుడూ, ఎక్కడా కూడా ఈ స్థాయిలో ఇళ్లపట్టాలను పంపిణీ చేయలేదు. ఈ కార్యక్రమాన్ని చరిత్ర గుర్తుంచుకుంటుంది. ఇంట్లో మహిళ పేరుమీద రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి.

రైతు భరోసా..

అక్టోబరు 5న గ్రామ సచివాలయాల్లో లబ్దిదారుల జాబితా ఉంచేందుకు ప్రయత్నించాలి. అక్టోబరు 8న తుది జాబితాను వ్యవసాయశాఖకు పంపాలి. కౌలు రైతులకు సాగు హక్కు పత్రంపై రైతుల్లో అవగాహన పెంచాలి. రైతుల్లో చైతన్యం నింపాల్సిన అవసరం ఉంది.

## వృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం..

మొత్తాలను పెంచడంతో పాటుగా.. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రత్యేక వైద్యసేవలను అందించనున్నామని వెల్లడించారు. పార్వతీపురం ఏరియా ఆస్పత్రిలో 60 ఏళ్లు దాటిన వృద్ధుల కోసం 10 పడకలతో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ వార్డులో వయో వృద్ధులకు ప్రత్యేకంగా పడకలను కేటాయించి అవసరమైన చికిత్సలను అందిస్తామని తెలిపారు. సేవలను సీనియర్ సిటిజన్లు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి, అధికారులు పాల్గొన్నారు.

## కొత్త మద్యం పాలసీ అమలు

భాగంగా పలు జిల్లాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో మద్యం దుకాణాలు ప్రారంభమయ్యాయి. కృష్ణా జిల్లా మైలవరం నియోజకవర్గంలోప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్యం షాపులను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పెద్దిరాజు ప్రారంభించారు. నియోజకవర్గంలో గతంలో 21 మద్యం షాపులు ఉండగా వాటిని 20% కుదించి.. 17 షాపులను ప్రారంభించారు. ప్రభుత్వం తరపున ఏర్పాటైన మద్యం షాపుల్లో 17మంది సూపర్ వైజర్లు,17 మంది నైట్ వాచ్‌మెన్లు, 41మంది సేల్స్‌మేన్లగా నియమితులయ్యారు. ఈ మేరకు ఉద్యోగాలు లభించడంతో నిరుద్యోగ యువత ఆనందం వ్యక్తం చేస్తోంది.

విచ్చలవిడి మద్యం అమ్మకాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో షాపులను నిర్వహిస్తున్నామని, మద్యం షాపుల సంఖ్యను, అమ్మకాల సమయాన్ని కుదించించడం ద్వారా ఏపీలో దశలవారీగా మద్య నిషేధం దిశగా అడుగులు వేస్తున్నామని, ఈ విషయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహోన్నతమైన ఆశయం కచ్చితంగా నెరవేర్చి తీరుతామని ఎక్సైజ్ శాఖ ధీమా వ్యక్తం చేస్తోంది.

**పుత్తూరు పట్టణంలో..**

చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గం పుత్తూరు పట్టణంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త మద్యం విధానాన్ని అమలు చేశారు. పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో గతంలో ఉన్న 29 షాపులును కుదించి 23 షాపులు ప్రవేశపెట్టారు. 23 షాపులలో 77 మందిని సేల్స్ అండ్ క్యాషియర్‌గా నియమించారు. ఈ కొత్త మద్యం విధానంతో మద్యపానాన్ని అంచలంచలుగా నియంత్రిస్తామన్నారు పుత్తూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మోహన్. సీఎం వైఎస్ జగన్ హామీ ఆదేశాల మేరకు మేం కట్టుబడి పని చేస్తామని మా పరిధిలో ఎక్కడ బెల్టుషాపులు ఉన్నా తొలగిస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మోహన్ తెలిపారు.

### జగన్ ఒక్కడిగా వచ్చాడు.. ఒక్కడిగా నడిపించాడు..

రూ.700 కోట్లు తక్కువకు టెండర్ చేయడానికి ఎలా ముందుకు వచ్చారో అర్థం కావడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కింది స్థాయిలో అవినీతి ఉంది.. దాన్ని తగ్గించేందుకు ప్రయత్నించాలని ఉండవల్లి కోరా రు. అందరు నిజాయతీగా పని చేయక తప్పదనే పరిస్థితి తీసుకు రావాలన్నారు ఉండవల్లి. పాలనలో పూర్తి పారదర్శకత తీసుకు రావడా నికి ప్రయత్నించాలని సూచించా రు. 57 శాతం పైగా ఓట్లతో అది కారంలోకి వచ్చారు.. అదే శాశ్వతం అనుకోవద్దని ఉండవల్లి హెచ్చరించారు. ప్రజల్లో మంచి పేరుతో పాటు.. తనతో పాటు గెలిచిన ఎమ్మెల్యేలను సంతృప్తి పరచడం జగన్ విధి అన్నారు. ఎమ్మెల్యే లపై నమ్మకం ఉంచి జాగ్రత్తగా వ్యవహరించమని కోరారు. జగన్ ఒక్కడిగా వచ్చాడు.. ఒక్కడిగా నడిపించాడు.. ఇప్పుడు తేడా రానివ్వొద్దన్నారు. ప్రభుత్వంపై సీరియస్‌గా ఆరోపణలు చేయడానికి ఇంకా సమయం ఉందని తెలిపారు.

## ఎన్ఆర్‌సీని రూపొందిస్తాం

ఓటు బ్యాంకు టీఎంసీకి అనుకూలంగా ఉన్నందున వారి ఏరివేతపై ముఖ్యమంత్రి మమత బెనర్జీ ఉదాసీనంగా ఉన్నారని విమర్శించారు. గతంలో కమ్యూనిస్టులు అధికారంలో ఉండగా విదేశీయుల్ని తీవ్రంగా వ్యతిరేకించిన మమత ఇప్పుడు వారిని సమర్థిస్తోందని మండిపడ్డారు. ఆ సమయంలో వారంతా కమ్యూనిస్టుల పక్షాన నిలబడ్డారని, ఇప్పుడు టీఎంసీకి ఓటు బ్యాంకుగా మారినందువల్ల మమత వైఖరి మారిందని దుయ్యబట్టారు. ఎన్ ఆర్సీని దరిచేరనీయబోమని మమత అంటున్నారు. కానీ, నేను మీకు మాట ఇస్తున్నా.. ఒక్క చొరబాటుదారుడు కూడా భారత్లో ఉండేందుకు అనుమతించం. అయితే, శరణార్థులకు పూర్తి రక్షణ ఉంటుంది. అని అన్నారు .

ఈ ఏడాది ప్రారంభంలో కేంద్ర ప్రభుత్వం అసోంలో ఎన్ఆర్ సీని రూపొందించడం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ జాబితాను విడుదల చేశారు. అయితే జాతీయ పౌర పట్టికలో దాదాపు 10 లక్షల మంది పేర్లు గల్లంతవడంతో ఇది తీవ్ర విమర్శల పాలైంది. చివరికి రాష్ట్ర భాజపా నేతలే దీన్ని బాహాటంగా విమర్శించారు. గత నెలలో మమతా బెనర్జీ దిల్లీ పర్యటన సందర్భంగా ఎన్ ఆర్ సీ పశ్చిమ బెంగాల్లో అవసరం లేదని అమిత్ షా దృష్టికి తెచ్చారు. ఈ మేరకు ఆయనకు వినతి పత్రం ఇచ్చినట్లు ఆ సమయంలో మమత విలేకరులతో అన్నారు .

# కాకినాడలో "ఓలా"యువజన మహోత్సవాలు

కాకినాడ: రంగరాయ మెడికల్ కాలేజ్ ఆడిటోరియంలో ఈ నెల 2,3,4 తేదీలలో ''ఓలా'' యువజన మహోత్సవాలు జరుగుతాయని సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మూర్తిరాజు తెలిపారు.

ఈ యువజన మహోత్స వాలకు రాష్టంలో ఉన్న యువతీ యువకులు ఈఆధ్యాత్మిక ''ఓలా'' యువజన మహోత్స వాలకు పాల్గొని చెడు వ్యసనాలకు లోనై మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను సక్రమమైన మార్గంలో జీవించటానికి ఉపయోగ పడుతుందని పిలుపునిచ్చారు.

## ఏ.యస్.ఆర్ నగర్ వార్డు సచివాలయాన్ని

# ఆదర్శ సచివాలయంగా రూపొందించండి

- 38వ వార్డు ఏ.యస్.ఆర్.నగర్ వార్డు సచివాలయంలో అన్ని ఏర్పాట్లు చేయండి
- ప్రారంభోత్సవానికి సక్రమంగా తీర్చిదిద్దండి - నేటి నుండి సచివాలయంలో సేవలు
- నగర పరిధిలో 571 వార్డు సచివాలయాలు -సచివాలయాన్ని పార్కుగా రూపొందించండి

జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం: జివియంసి పరిధిలోని నాలుగవజోన్ 38వ వార్డు ఏ.యస్.ఆర్.నగర్ వార్డు సచివాలయాన్ని ఆదర్శ సచివాలయంగా రూపొందించాలని కమిషనర్ డా.జి.సృజన పేర్కొన్నారు. ఏ.యస్.ఆర్.నగర్ వార్డు సచివాలయం పనులను, ఏర్పాట్లను మంగళవారం ఆమె పరిశీలించారు. అక్టోబరు 2వ తేది బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభిస్తారని వెల్లడించారు. నగర పరిధిలో 571 వార్డు సచివాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది నియామకం జరిగిందని, నియామక పత్రాలను అభ్యర్థులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వార్డు సచివాలయంలో ఖాళీస్థలంలో చెట్లను నాటి పార్కుగా తీర్చిదిద్దాలని అభిలషించారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సభా స్థలి లో ఏర్పాట్లను పరిశీలించారు. ఉత్తర నియోజకవర్గం ప్రతినిధి కె.కె.రాజు, బాణాల శ్రీనివాస్‌లతో ఏర్పాట్ల గురించి వివరించారు. సమావేశ నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో యుసిడి ప్రాజెక్టు డైరక్టర్‌వై.శ్రీనివాసరావు, యస్.ఇ ప్రసాదరాజు, ఇ.ఇ చిరంజీవి, జోనల్ కమిషనర్ సింహాచలం, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత తలచుకుంటే

# అద్భుతాలు సృష్టించగలదు

- సమాజ ప్రగతికి యువకులే కీలకం
- నెహ్రూ యువకేంద్ర రాష్ట్ర సంచాలకులు వెంకటేశం



విశాఖపట్నం : అపారమైన మానవ వనరులు కలిగిన భారతదేశంలో 65 శాతం వున్న యువత తలచుకుంటే అద్భుతాలు సృష్టించగలరని నెహ్రూ యువకేంద్రం రాష్ట్ర సంచాలకులు ఆర్.వెంకటేశం అన్నారు. మంగళవారం ఆయన ఆరిలోవలో వున్న హిందుస్థాన్ పెట్రోలియం వారి స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో నిర్వహించిన జాతీయ యువ కార్యకర్తల శిక్షణా కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా యువ సమన్వయకర్త జి. మహేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ శాఖ వారి ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి క్షేత్రీయ సంస్థ వారు 80 మంది ఉత్సాహవంతులైన యువతీయువకులను ఎన్నుకుని వారి ద్వారా సామాజికాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 15 రోజుల పాటు జరిగే శిక్షణలో భాగంగా వివిధ వర్గాల ప్రజల్ను కలుసుకుని వారికి కావలసిన సౌకర్యాలను సమీక్షించుకుంటామని కార్యక్రమ అధికారి ఎ.రాం ప్రసాద్ అన్నారు. కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో తమ సంస్థలో నిర్వహిస్తున్న వివిధ ఉపాధి ఆధారిత కోర్సులను డెప్యూటీ జనరల్ మేనేజరు డాక్టర్ సి.వి.నరసింహ దాసు వివరించి, ప్రయోగశాలలో తమ విద్యార్థులు పొందుతున్న శిక్షణను విశదీకరించారు. కార్యక్రమంలో యువ కార్యకర్తలతో పాటు 100 మంది ఇన్స్టిట్యూట్ శిక్షణార్ధులు పాల్గొన్నారు.

## ఘనంగా భవానీల ఊరేగింపు



చోడవరం : దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మండలంలోని జుత్తాడ గ్రామంలో భవానీ మాలధారుల ఊరికట్టు ఊరేగింపు మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. గ్రామ శివారు విఘ్నేశ్వరస్వామి ఆలయం నుంచి రామాలయం మీదుగా పట్టాలమ్మ వారి గుడి వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవానీ ఉత్సవం కమిటీ ఛైర్మన్ పీలా వెంకట గణేష్, భవానీ మాలధారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

***గజపతినగరంలో నేడుభవానీ మాలధారుల సన్నిధానం***

దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మండలం లోని గజపతినగరం గ్రామంలోని భవానీ మండపం వద్ద నేడు భవానీ మాలధారుల సన్నిధాన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు మళ్ల చిననాయుడు, శరగడం చిన్నారావు, మళ్ల ఆదినారాయణ, బొడ్డేడ రాము ఒక ప్రకటనలో తెలిపారు.


భారత ప్రభుత్వం
సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ
సాధికారత విభాగం యొక్క ప్రత్యేక అవసరాల కలవారు (దివ్యాంగులు)
5వ అంతస్తు, పండిట్ దీన్‌దయాళ్ అంత్యోదయ భవన్, సిజిఓ కాంప్లెక్స్, లోధి రోడ్డు, న్యూఢిల్లీ - 110003

2019- 20 సంవత్సరానికిగానూ దివ్యాంగులకు ప్రోత్సాహకులు

సాధికార విభాగం వారు ప్రత్యేక అవసరాలు కలవారికి (దివ్యాంగులకు) గొడుగు పథకం క్రింద ప్రవేశపెట్టిన ప్రోత్సహకులు (స్కాలర్‌షిప్‌లు) తద్వారా విద్య ద్వారా సాధికారతను పొందేందుకు 01 ఏప్రిల్ 2018 తేదీ నుండి విభాగం ప్రత్యేక అవసరాలు కలవారికి(దివ్యాంగులుకు) ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్, తరగతుల విద్యార్థులకు ప్రోత్సాహకులను 2018-20 సంవత్సరానికిగాను ఉన్నత ప్రమాణాల విద్య పొందేందుకుగాను అందించనున్నదది జాతీయ స్కాలర్‌షిప్ పోర్టల్ (ఎన్ఎస్‌పి) ద్వారా 15 జూలై 2019 తేదీ నుండి ప్రత్యేక అవసరాలు కలవారు (దివ్యాంగులు) జాతీయ స్కాలర్‌షిప్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవచ్చును.

| పథకం | విద్యార్థి | విద్యాసంస్థ | రాష్ట్రం |
|---|---|---|---|
| 1. ప్రత్యేక అవసరాలు కల్గిన విద్యార్థుల కొరకు ప్రీ మెట్రిక్ సాల్కర్‌షిప్‌లు | ఈ విద్యార్థుల ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించేందుకు ఆఖరు తేది 15 అక్టోబరు 2019 | విద్యాసంస్థ పరిశీలన కొరకు ఆఖరు తేది 31 అక్టోబరు 2019 | ఆన్‌లైన్ దరఖాస్తులు రాష్ట్రంలో నోడల్ అధికారులు పరిశీల నకు ఆఖరు తేది 15 నవంబరు 2019 |
| 2. ప్రత్యేక అవసరాలు కల్గిన విద్యార్థుల పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు కొరకు | ఈ విద్యార్థుల ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించేందుకు ఆఖరు తేది 31 అక్టోబరు 2019 | విద్యాసంస్థ పరిశీలన కొరకు ఆఖరు తేది 15 నవంబరు 2019 | ఆన్‌లైన్ దరఖాస్తులు రాష్ట్రంలో నోడల్ అధికారులు పరిశీల నకు ఆఖరు తేది 30 నవంబరు 2019 |
| 3. వికలాంగ విద్యార్థులకు ఉన్నత తరగతి విద్యకు స్కాలర్‌షిప్‌లు | ఈ విద్యార్థుల దరఖాస్తులను సమర్పించేందుకు ఆఖరు తేది 31 అక్టోబరు 2019 | విద్యాసంస్థ పరిశీలన కొరకు ఆఖరు తేది 15 నవంబరు 2019 | ఆన్‌లైన్ దరఖాస్తులు రాష్ట్రంలో నోడల్ అధికారులు పరిశీల నకు ఆఖరు తేది 30 నవంబరు 2019 |

పైన పేర్కొన్న అన్ని స్కాలర్‌షిప్‌లు 40% మరియు అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న విద్యార్థులకు వర్తిస్తాయి మరియు సమర్థ వైద్య అధికారం జారీ చేసిన ఈ ప్రభావానికి సరైన వైకల్యం ధృవీకరణ పత్రం కలిగి ఉంటుంది. వైకల్యం వికలాంగుల హక్కుల చట్టం, 2016లో నిర్వచించబడింది.

(స్కాలర్‌షిప్ పథకాల గురించి మరిన్ని వివరాల కోసం, దయచేసి సందర్శించండి: www.disabilityaffairs.gov.in)

గమనిక:-

(1) దరఖాస్తుల ధృవీకరణ కోసం, ప్రతి ఇన్స్టిట్యూట్ వారి ఇన్స్టిట్యూట్ యొక్క నోడల్ ఆఫీసర్ ధృవీకరణ ఫారమ్ నింపాలి మరియు దానిని జిల్లా/రాష్ట్ర నోడల్ అధికారి ఆమోదించాలి. ఇన్స్టిట్యూట్/పాఠశాల/ కళాశాల అలా చేయకపోతే, వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ధ ృవీకరించలేరు.

(2) వికలాంగ విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్ కోసం రాష్ట్ర నోడల్ అధికారుల పేరు, ఇమెయిల్ ఐడి మరియు సంప్రదింపు వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి: www.scholarships.gov.in, మరియు అల్టో ఈ విభాగం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి- www.disabilityaffairs.gov.in

(3) ఇనిస్టిట్యూట్ కోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ విధానం (ఎస్ఓపి) మరియు యూజర్ మాన్యువల్ నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ www.scholarships.gov.in లో అలాగే ఈ విభాగం www.disabilityaffairs.govin వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

davp 38117/11/0035/1920


## ఘనంగా మాజీ స్పీకర్ బాలయోగి జయంతి

కాకినాడ: మాజీ లోకసభ స్పీకర్ గంటి మోహన్ చంద్ర బాలయోగి 68 జయంతి సందర్భంగా జగనాయకపూర్ చారిటీస్ వద్ద బాలయోగి విగ్రహానికి కాకినాడ రూరల్ మాజీ శాసనసభ్యులు పిల్లి అనంత లక్ష్మి సత్య నారాయణ, మేయర్ సుంకర పావని, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిల్లి అనంతలక్ష్మి,సుంకర పావని మాట్లాడుతూ కోనసీమలో జన్మించి లోకసభా స్పీకర్ స్థాయికి ఎదిగిన వ్యక్తి బాలయోగి అని, కోటిపల్లి రైల్వే లైన్ యానాం ఎదుర్లంక బ్రిడ్జి నిర్మించి కోనసీమను దేశ స్థాయిలో నిలబెట్టిన మహోన్నత వ్యక్తి బాలయోగి అన్నారు.ఈ కార్యక్రమంలో బొడ్డు దేవరాజు,తిరుమల కుమార్, కాళ్ళ సత్తిబాబు, సీకోటి అప్పలకొండ, అంబటి చిన్నా, పలివెల రవి,కొల్లాబత్తుల అప్పారావు, కొప్పనాతి సత్యనారాయణ, పసగడుగుల శేషగిరిరావు, గొరుసు దుర్గారావు, బూడి ప్రకాష్,సయ్యద్ అలీ,వనమాడి ఉమా శంకర్, మల్లాడి గంగాధరం, అజ్జు, కర్రి శ్రీని వాస్, మేడిశెట్టి చిన్ని, తుమ్మల సునీత రమేష్, ఒమ్మి బాలాజీ,చింతలపూడి రవి, బలరాం, రెడ్నం సత్తిబాబు, గుజ్జు బాబు, గుత్తుల రమణ, పెంక బాబా, మెంటా రావు, ముగ్గళ్ల బాబురావు, తదితరులు పాల్గున్నారు.

# మద్యం దుకాణం వద్దంటూ మహిళలు ధర్నా



చోడవరం : పట్టణంలోని బోళ్ళ వీధి రామాలయం సమీపంలో ప్రభుత్వ మద్యం దుకాణం ఏర్పాటుకు వ్యతిరేకంగా స్థానిక మహిళలు మంగళవారం ధర్నా నిర్వహించారు. వై.సి.పి, మహిళా విభాగం టౌన్ అధ్యక్షురాలు అల్లాడ భవానీ ఆధ్వర్యంలో సుమారు 45 మంది మహిళలు నూతనంగా ఏర్పాటు చేయబోయే వైన్ షాపు వద్దకు వచ్చి ప్లకార్డులు చేతబట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. రామాలయం ముందు బ్రాందీ షాపు వద్దంటూ నినాదాలు చేస్తూ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ దృష్టికి సమస్యను వివరించారు. ఎక్సైజ్ ఉన్నతాధికారులతో మాట్లాడి షాపును వేరేచోటుకు మార్చులా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. కాగా మద్యం షాపు వద్దంటూ మహిళలు ఆందోళన చేస్తున్నట్టు సమాచారం అందడంతో చోడవరం మహిళా ఎస్.ఐ, టి.దివ్య సిబ్బందితో కలసి చేరుకుని పర్యవేక్షించారు.

# ఇనుస్ట్రుమెంటేషన్‌లో సౌమ్యకు డాక్టరేట్

### ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇనుస్ట్రుమెంటేషన్ విభాగం పరిశోధకురాలు ఇంజేటి సౌమ్యకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు డి.వి రామకోటి రెడ్డి పర్యవేక్షణలో ' డెవలప్‌మెంట్ అండ్ పెరఫార్మెన్స్ అనాలసిస్ ఆఫ్ ఎడాప్టివ్ నాయిస్ కేన్సిలర్స్ ఫర్ ఆర్టిఫేక్ట్స్ రీమూవల్ ఫ్రం ఇఇజి సిగ్నల్ రికార్డింగ్స్' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది.ఇఇజి సిగ్నల్స్ నాణ్యతను పెంపొందించుటకు నూతన విధానాలను సౌమ్య అభివృద్ధి చేయడం జరిగింది.

వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి మంగళవారం డాక్టరేట్ ఉత్తర్వులను సౌమ్య స్వీకరించారు. ఈ సందర్భంగా సౌమ్యను వర్సిటీ వీసీ ప్రసాద రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా సౌమ్యను విభాగ ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.



# వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 31,33,వార్డులకు సంబందించిన 30 మంది టి.డి.పి మరియు జనసేన కార్యకర్తలు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు.

వీరికి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీను, పోతు సత్యనారాయణ 33వార్డు అధ్యక్షులు దుప్పలపూడి శ్రీనివాసరావు,ఆళ్ల శ్రీను,బోర ఈశ్వర రెడ్డి,తిరుపతి రావు,యం.డి. గౌష్, 33వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయాలి


### రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీసే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల సాంకేతిక సదస్సు ' ఎలక్ట్రోబ్లిట్జ్ ' ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు సాంకేతిక, భావ నైపుణ్యాలను ప్రస్ఫుటం చేయడానికి ఇటువంటి సదస్సులు వేదికలుగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు భావ ప్రకటన నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. సాధించాలనే తపన, కష్టించి పనిచేసే తత్వం కలిగి ఉంటే ఎటువంటి లక్ష్యాలనైనా సునాయాసంగా చేరుకోవడం సాధ్యపడుతుందన్నారు.అనంతరం విద్యార్థుల చిత్రకళా ప్రదర్శనను తలలకించారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.ప్రమీల దేవి, విభాగాధిపతి ఆచార్య ఎస్. అరుణ, కన్వీనర్ ఎస్.గీతిక సాయిలు ప్రసంగించారు. వివిధ అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులను ప్రధానం చేశారు.

# ప్రతిభా పురస్కారానికి విద్యార్థుల ఎంపిక



అన్నవరంః తూ.గో.జిల్లా స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న శ్రీ శారదా విద్యాలయం విద్యార్థిని ప్రతిభా పురస్కారం సాధించింది. గత 10వ తరగతి పరీక్షలలో10మంది 10/10 సాధించగా అందులో నుండి10/10 సాధించిన సూరాడ ప్రమీలకు ప్రతిభ అవార్డు, నగదు పురస్కారాలు మరియు టాబ్లను, తదుపరి జరిగే కార్యక్రమంలో ప్రభుత్వం అంద జేస్తుందని తెలియజేసారు. ప్రతిభ అవార్డు సాధించిన ప్రమీలను కరస్పాండెంట్ కృష్ణావర్మ, ప్రధానోపాద్యాయులు బోనగిరి శ్రీనివాస్, జి.సతీష్, సూరిబాబు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

అదేవిధంగా శ్రీ సత్యసాయి విద్యా విహర్ విద్యార్థి మారిశెట్టి హరీష్ కూడా గత సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో 10/10 మార్కులు తెచ్చుకొని ప్రభుత్వం వారు ఇచ్చే ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా హరీష్‌ను పాఠశాల కరస్పాండెంట్ జి.హరి ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఎం.టి. శివకుమార్ మరియు ఉపాధ్యాయేతర బృందం, తల్లిదండ్రులు అభినందించారు.

## 14 వార్డు వాలంటీర్లకు ఫోల్డర్స్, నోట్ బుక్స్ పంపిణీ చేసిన కె.కె.రాజు



విశాఖ సిటీః 14 వార్డు నక్కవానిపాలెం డి.యస్.ఆర్. పక్షన్ హల్ లో సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో వార్డు వాలంటరీలకు ఫోల్డర్స్,నోట్ బుక్,పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 14 వార్డు అధ్యక్షురాలు జి.వి.రమణి, బాణాల శ్రీను, జి.వి.రమణా రెడ్డి, గుడ్ల భాస్కర్ రెడ్డి, యం.ఉమా మహేశ్వర రెడ్డి, బాబ్జి రెడ్డి, గుడ్ల అశోక్ రెడ్డి, బి.రవికుమార్ రెడ్డి, డి.వి.యస్.ప్రసాద్ రెడ్డి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## భీభత్స వానలు, వరదలు

వాతావరణ మార్పును అరికట్టడంపై ఇటీవలే ఐక్యరాజ్యసమితి సదస్సు ప్రధాని మోదీ సహా అనేకమంది దేశాధినేతలు ప్రసంగించారు. మరోవైపు భారత్ భారీ వానలు, వరద సమస్యలతో సతమతమవుతున్నది. దేశవ్యాప్తంగా కురుస్తున్న వానలకు దాదాపు రెండువందల మంది బల య్యారు. ఉత్తర్రపదేశ్, బిహార్, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకశ్మీర్ మొదలైన రాష్ట్రాలలో వానలు తీవ్ర ప్రాణ, ఆస్తి నష్టం కలిగించడంతోపాటు జన జీవనాన్ని అత లాకుతలం చేశాయి. ఇతర రాష్ట్రాలలో కూడా వానలు ఇంత భారీనష్టాన్ని కలిగించనప్పటికీ తీవ్ర వరద సమస్యను సృష్టిస్తున్నాయి. హైదరాబాద్‌తో పాటు అహ్మదాబాద్, పుణె, లక్నో తదితర నగరాల్లో జడివానలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఉత్తర్రపదేశ్‌లో అత్యధికంగా దాదాపు 110 మంది ప్రాణాలు కోల్పోయారు. బిహార్‌లో దాదాపు 30 మంది మరణించారు. దాదాపు 26 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పడవల ద్వారా సహాయ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఆకాశం నుంచి చూస్తే పాట్నా నగరం ఒక చెరువు మాదిరిగా మధ్యలో ఇండ్ల నిర్మాణాలు కట్టినట్టుగా కనిపిస్తున్నదని చెబుతున్నారు. మహారాష్ట్రలోని పుణె జిల్లాలోనూ ఇరువై మందికిపైగా మరణించారు. వేలాదిమందిని ముంపు ప్రాంతాల నుంచి తరలించారు. ఇప్పటికే పలు రాష్ట్రాలలో ప్రకృతి బీభత్సాలను ఎదుర్కొనే వ్యవస్థలు ఏర్పాటయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వాలు విపత్తుల నిర్వహణ బృందాల తోడ్పాటుతో సహాయక చర్యలను చేపడుతున్నాయి. అయినా మన దేశంలో ప్రకృతి సృష్టి స్తున్న బీభత్సాలను ఎదుర్కొనడంలో ఇంకా నేర్చుకోవలసింది, చేయవలసింది ఎంతో ఉన్నదని ఈ అనుభవాలను బట్టి తెలుస్తున్నది. ఐరాస ఆధ్వర్యంలోని వాతావరణ మార్పు పై అంతర్ ప్రభుత్వ కమిటీ (ఐపీసీసీ) వాతావరణ మార్పు ప్రభావాలపై సెప్టెంబర్ 25న ఒక నివేదికను విడుదలచేసింది. ఇందులో భారత్‌కు సంబంధించిన అంశాలు పరిశీలనార్హమైనవి. హిమాలయాలలోని మంచు కరుగుడు ప్రభా వం దేశ ప్రజలపై విపరీతంగా ఉంటుంది. ఈ మంచు పది భారీ నదులకు ఆధారం. ఇక్కడి జీవ వైవిధ్యానికి, జీవనానికి ఆయువుపట్టు. రెం డువందల కోట్లమంది జీవితాలపై ఈ ప్రభావం ఉంటుంది. వాతావరణ మార్పు వల్ల సముద్ర మట్టాలు పెరుగుడు ప్రభావం కూడా భారత్‌పై తీవ్రంగా ఉంటుంది. భారత్‌లో రుతుగమనాల రాకపోకలు మారిపోయి, అంచనా వేయడం కష్టంగా మారుతున్నది. తుఫానులు తీవ్రంగా మారుతయి. గంగా, బ్రహ్మపుత్ర వరదలు మరింత కల్లోలం సృష్టిస్తాయి. 7,500 కిలోమీటర్ల పొడుగునా ఉండే తీర ప్రాంతంలోని 56 కోట్ల మంది జీవితాలపై ఈ ప్రభావం ఉంటుంది. తీర ప్రాంత నగరాలైన ముంబయి, కోల్‌కతా, చెన్నై మరింత తీవ్రరీతిలో వరద ముప్పును ఎదు ర్కొంటాయి. సముద్ర నీటిమూలంగా తీర ప్రాం త భూములు వ్యవసాయానికి పనికిరాకుండాపోతాయి. మంచి నీటి సమస్య కూడా తలెత్తుతుంది. వరదలే కాదు, కరువులూ ఈ ప్రాంత ప్రజలను పీడిస్తాయి. కొన్ని ప్రాంతాలు వరదమయం అవుతుంటే మరికొన్ని ప్రాంతాలు నీటికి కటకటలాడుతయి. ఈ సమస్యలన్నీ ఇప్పటికే అనేక సార్లు చర్చించుకున్నవే. కానీ ఇప్పుడు అనుభవానికి వచ్చిన సందర్భమిది. పైగా ప్రకృతి వైపరీత్యాలు ఏ రూపంలో ఎట్లా వస్తాయో ఊహించేటివి కావు. వాటి ప్రభావాలు కూడా అనూహ్యమే. అన్ని ప్రాంతాలలో ఒకేవిధమైన ప్రభావం ఉండదు. వైపరీత్యాలు ప్రతిసారి అదే రీతిలో సంభవించవు. అందువల్ల వీటిని ఎదుర్కొనడం ప్రభుత్వాలకు పెద్ద సవాలు. సెప్టెంబర్ చివరి వారంలో ఇంత భారీగా వానలు కురువడమేమిటనేది చాలా మందిని ఆశ్చర్యపరుస్తున్నది. ఈ పాటికి రుతుపవనకాలం ముగింపునకు వచ్చేదశ ఇది. కానీ వానలు ఇంకా కొన సాగడమే కాదు, అక్టోబర్‌లో కూడా కురియవచ్చునని వాతావరణ వేత్తలు అంటున్నారు. రాజ స్థాన్‌లో సెప్టెంబర్ ఒకటి నాటికి వెనుకకు మళ్ళాల్సిన రుతుపవనాలు అక్టోబర్ రెండవ వారంలో కానీ తిరోగమించవని ఒక అంచనా. ఒకసారి రుతుపవనాలు గతితప్పిన తర్వాత ఎప్పుడు వస్తా యో, ఏ విధమైన బీభత్సాన్ని చూపిస్తాయో చెప్పలేం. వాతావరణ మార్పు ప్రభావాలు ఏ విధంగా ఉండబోతున్నాయనే అంచనాలు ఇప్పటివరకు స్పష్టంగా లేవు. అవి మన అంచనాకు అందకపో వచ్చు. అయినా అధ్యయనాలు సాగించవలసిందే. ప్రకృతి ఆగ్రహం ఏ రూపంలో వచ్చినా తట్టుకు నేవిధంగా విపత్తు నిర్వహణ వ్యవస్థలను రూపొందించుకోవాలె. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకోవ డం, సహాయం అందించడం నగరాలలో ఒక రీతిలో, పల్లెలో మరోవిధంగా ఉంటుంది. అందువల్ల ప్రజలను ఈ వైపరీత్యాలకు తట్టుకునేవిధంగా సమాయత్తం చేయాలె. నగరాల నిర్మాణాలు, జనజీ వనంలో మార్పు రావాలె. మనం ఒక పెద్ద ఉత్పాతాన్ని తరచు ఎదుర్కొంటూ ఉంటామనే స్పృహ ప్రభుత్వాలకు, ప్రజలకు ఏర్పడాలె. దేశంలో ఎక్కువమంది ఆధారపడేది వ్యవసాయం మీదనే. అందువల్ల ప్రకృతి వైపరీత్యాల ప్రభావం దేశ ఆర్థికవ్యవస్థపై కూడా ఉంటుంది. ఆహార భద్రత కూడా దెబ్బతింటుంది.

## ప్రజల్లో గుండె వ్యాధుల పట్ల అవగాహనకు చైతన్యపర్చండి



కాకినాడ: ప్రజల్లో గుండె వ్యాధుల పట్ల అవగాహన పెంచేందుకు, సత్వరం ఆ వ్యాధికి అవసరమైన వైద్యచికిత్సను అందజేయాల్సిన అవసరాన్ని తెలియజేయడంలో కాకినాడ అపోలో హాస్పిటల్స్ చేస్తున్న కృషి అభినందనీయమని కాకినాడ నగర మేయర్ సుంకర పావని తిరుమలకుమార్ పేర్కొన్నారు. స్థానిక మెయిన్‌రోడ్‌లో గల అపోలో హాస్పిటల్స్‌లో మంగళవారం ఉదయం ప్రపంచ హృద్రోగ దినాన్ని పురస్కరించుకుని నగర పరిధిలోని కార్పొరేటర్లకు, మీడియా ప్రతినిధులకు గుండె జబ్బుల పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకున్నారు. మరో ముఖ్యఅతిథి సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఫ్రాన్సిస్ మాట్లాడుతూ మానవ శరీరంలో గుండె అనేది అతి ముఖ్యమైన అవయవమని, దీనిపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం కాకినాడ అపోలో హాస్పిటల్స్‌పై ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అపోలో హాస్పిటల్స్‌లో ఓపెన్ హార్ట్, బైపాస్ సర్జరీలను కీహోల్ విధానంలో చిన్న కోత, శరీరంలో ఎముకలను కత్తిరించకుండానే చేసే విధానాన్ని విజయవంతంగా నిర్వహించడంతో పాటు దీనికి అవసరమైన వైద్యపరికరాలను కూడా సమకూర్చినట్లు హాస్పిటల్స్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ నాయక్ వెల్లడించారు.

**టెలీ ఇసిజి నెట్‌వర్క్ సెంటర్లు**

జిల్లా వ్యాప్తంగా గుండెవ్యాధులను ముందుగానే గుర్తించేందుకు వీలుగా టెలీ ఇసిజి నెట్‌వర్క్ మిషన్లు గుర్తించిన 10 ప్రదేశాలలో త్వరలో ప్రారంభిస్తున్నామని అపోలో అడ్మినిస్ట్రేటర్ ఐ.వి.రమణ వెల్లడించారు. అలాగే కీహోల్ బైపాస్ సర్జరీని ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కాకినాడ అపోలో హాస్పిటల్స్‌లో సి.టి. సర్జన్ డాక్టర్ నాయక్, కార్డియాలజిస్ట్‌లు డాక్టర్ ప్రేమ్‌కుమార్, డాక్టర్ చైతన్య కృష్ణలు ఇద్దరూ 24 గంటలూ అందుబాటులో ఉండి వైద్యసేవలను అందిస్తున్నారని తెలియజేసారు. సీనియర్ కార్డియాలజిస్ట్, ఇంటర్‌వెన్షలిస్ట్ డాక్టర్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ సరైన వ్యాయామం లేకపోవడం, మారిన జీవన విధానం, ఆహార అలవాట్లు కారణంగా అతిపిన్న వయసులోనే యువత గుండెవ్యాధులకు గురవుతున్నారని తెలియజేసారు.

జిజిహెచ్ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చటర్జీ మాట్లాడుతూ వ్యాధి బారిన పడిన తర్వాత జాగ్రత్తలు తీసుకునే కంటే, రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం ఎంతైనా అవసరమన్నారు. ఈ శిబిరంలో రాండమ్ బ్లడ్‌షుగర్, టుడీ ఎకో, ఈసీజి, లిపిడ్ ప్రొఫైల్ వంటి వైద్యపరీక్షలను నిర్వహించారు.

## ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం



శ్రీకాకుళం: వయోవృద్ధుల అనుభవాలు సమాజానికి అవసరమని జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి అన్నారు. వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో ప్రశాంతి వృద్ధాశ్రమంలో మంగళవారం వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రెవిన్యూ అధికారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వయోవృద్ధుల అనుభవాలు ఉపయోగించుకోవడం వలన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా చేపట్టవచ్చన్నారు. వివిధ అంశాల్లో అపార అనుభవం కలిగి ఉంటారని ఆయన పేర్కొన్నారు. దేశ సంస్కృతి, సాంప్రదాయాల్లో తల్లిదండ్రులు, పెద్దలకు ఎంతో ప్రాధాన్యత ఉందని డి.ఆర్.ఓ అన్నారు. వయోవృద్ధులకు తగిన ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ కల్పించి మంచి సమాజం ఏర్పాటుకు దోహదపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ద్వారా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తుందని చెప్పారు.

ఈ సందర్భంగా వయోవృద్ధుల శాఖ వివిధ పరికరాలను పంపిణీ చేసింది. అధిక వయోవృద్ధులను సత్కరించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కొంచాడ సోమేశ్వర రావు, వయోవృద్ధుల శాఖ సహాయ సంచాలకులు జీవన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 34 వార్డు వాలంటరీలకు ఐ డి కార్డులు పంపిణీ చేసిన కె.కె.రాజు



విశాఖపట్నం : 34 వార్డు వాసుదేవనగర్ కమ్యూనిటీ హాల్ లో వార్డు వాలంటరీలకు ఐ డి కార్డులు, ఫోల్డర్స్, నోట్ బుక్, పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 34 వార్డు అధ్యక్షులు పైడి రమణ, భనాల శ్రీను, రాయుడు శ్రీను, హరిపట్నాయక్, నర్సారావు, నానిబాబు, యస్.రామారావు, ఆది లక్ష్మీ, సన్నీ, నారాయణ రావు, గణపతి, శంకరావు, అప్పలరాజు, రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవీ అలంకారంలో రత్నగిరి దేవతలు



అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో క్షేత్ర రక్షకులుగా ఉన్న శ్రీ వనదుర్గ,కనకదుర్గమ్మ అమ్మవార్లు దసరా మహోత్సవాలలో భాగంగా మూడవ రోజు మంగళవారం మహాలక్ష్మి దేవి అలంకారములో భక్తులకు దర్శనము ఇచ్చారు. భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవార్లను దర్శించి తీర్ధ, ప్రసాదములు స్వీకరించారు.

## " సైరా బైక్ ర్యాలి "



అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు స్వామినాయుడు పిలుపు మేరకు జిల్లా గౌరవ అధ్యక్షులు ఒమ్మి శ్రీను సారధ్యంలో జిల్లా అధ్యక్షులు రాంకి అద్వర్యంలో మెగా " సైరా బైక్ ర్యాలి "స్థానిక శ్రీ పైడితల్లమ్మ కోవిల నుండి విజయనగరం వీధుల్లో ఘనంగా తిరుగుతూ ఎన్.సి.ఎస్. దియేటరు వరకు జరిగినది. సుమారు 100 మందితో ఈ బైక్‌ర్యాలీని జనసేన మహిళ అధ్యక్షురాలు నమిత విచ్చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంబించారు. అనంతరం అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ప్రపంచ వృద్ధుల దినోత్సవం



శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ర్యాలీ జరిగింది. కలెక్టర్ ఆఫీసు రోడ్డులో గల వృద్ధజనాశ్రమం వరకు ర్యాలీ తీసి వృద్ధుల హక్కుల నిర్లక్ష్యం, సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ వెనుకబాటుతనంపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ లు టి.వీరభద్రస్వామి, నిక్కు అప్పన్నలను ఘనంగా సన్మానించారు. శివ నాగజ్యోతి ఆనంద నిలయంలో గల వృద్ధులకు బట్టలు,బిస్కట్లు, పండ్లు పంచడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జీవన్ బాబు హాజరైనారు. కార్యక్రమంలో జాతీయ సీనియర్ సిటిజన్స్ కార్యనిర్వాహక సంఘ సభ్యులు మరియు రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్ రావు, సంఘ అధ్యక్షులు బలివాడ మల్లేశ్వరరావు, సభ్యులు ఎం.ఎస్.ఆర్.ఎస్.ప్రకాశ రావు, ఎన్.ఎస్. పండ, పి.నరసింహమూర్తి, బి.మోహనరావు, సోమ సుందర రావు, కె.సూర్యారావు, డి.వి.అప్పారావు, ఎం.ఆదినారాయణ మూర్తి, వి.నాగేశ్వరరావు, కె.వి.హెచ్.సూర్యారావు, బి.జయలక్ష్మి, జి.సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలలో సత్తా చాటిన శ్రీకాకుళం ఫెన్సింగ్ క్రీడాకారులు

**అండర్14 విభాగాలలో... ఎస్.సమిత్, జి.సాయి ప్రదీప్,**

**అండర్ -17 విభాగాలలో... వి.జాస్మిన్, బి.శ్రీచిత్, సమ్రినలు జిల్లా నుండి జాతీయ క్రీడా పోటీలకు ఎంపిక**

**రాష్ట్ర స్థాయి పోటీలలో 5 బంగారు, 7 రజితం, 11 కాంస్య పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు**




శ్రీకాకుళం : రాష్ట్ర ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27,28,29 తేదీల్లో ప్రకాశం జిల్లా ఒంగోలులో నిర్వహించిన అండర్ -14,అండర్-17 విభాగాలలోని రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో 52 మంది జిల్లా కు చెందిన క్రీడాకారులు పాల్గొనగా అందులో 23 మంది క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి 5 బంగారు, , 7 రాజితం,11 కాంస్య పతకాలు పథకాలు సాధించారు. ఇందులో బంగారు పతకం సాధించిన క్రీడాకారులు జాతీయ పోటీలకు అర్హత సాధించారు... వీరిలో జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు శ్రీకాకుళం జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారులు, మరియూ పతకాలు సాధించిన క్రీడాకారుల జాబితాను జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ యన్ ఐ ఎస్ కోచ్ జోగుపాటి వంశీ తెలిపారు.ఫెన్సింగ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు వీరే... ' అండర్ -14 సాబర్ విభాగంలో ...ఎస్.సమిత్ , ఫోయిల్ విభాగంలో ,జి.సాయిప్రదీప్ లు బంగారం పతాకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కాగా, అండర్ -17ఫోయిల్ బాలికల విభాగంలో... వి.జాస్మిన్, ఫోయిల్ విభాగంలో సమ్రిన్ , అండర్ -17 బాలురు సాబర్ విభాగంలో బి.శ్రీచిత్ జిల్లా నుండి జాతీయ క్రీడా పోటీలకు ఎంపిక అయ్యారు. అలాగే... అండర్ 14లో ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ నెలలో రాయపూర్ లో జరుగుతున్న జాతీయ పోటీలకు హాజరవుతారు, అలాగే అండర్ -14 బాలికల సాబర్ ఇప్పి విభాగంలో మేఘనా,ఫోయిల్ విభాగంలో సాయి ప్రశాంతి,సాబర్ విభాగంలో వై.జ్యోతి,అండర్ -14 బాలురు ఫోయిల్ విభాగంలో ధీరజ్,ఇప్పి విభాగంలో టీ. యుగంధర్, అలాగే అండర్ -17 బాలురు ఫోయిల్ విభాగంలో జి.వి.పోలినాయుడు, అండర్-17 బాలికలు ఇప్పి విభాగంలో వీళ్లంతా రజత పతకాలు సాధించారు.... అలాగే అండర్ -14 బాలికల విభాగంలో ఇప్పి విభాగంలో బి వైష్ణవి,వై నందిని,వి బేబి షామిలి, ఫోయిల్ విభాగంలో బి.ఝాన్సీ,,జి.ఉషా,సాబర్ విభాగంలో బి.శిరీషా, లతో పాటు..అండర్ -14 బాలురు సాబర్ విభాగంలో జి కోటేశ్వరరావు, ఫోయిల్ విభాగంలో జి. సంజయ్, అండర్ -17 బాలురు ఇప్పి విభాగంలో పి జ్యోతి కృష్ణ, అండర్ -17 బాలికల అండర్-17 బాలికలు ఇప్పి విభాగంలో .శ్రీలక్ష్మి,సాబర్ విభాగంలో,డి.తేజ లు. కాంస్య పతకాలు సాధించారు వీరికి ఆంధ్ర ప్రదేశ్ ఫెన్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వి నాగేశ్వర రావు, కార్యదర్శి నాగం సతీష్ బాబు లు మెడల్స్ సర్టిఫికెట్లు బహూకరించిన ట్లుగా వంశీ తెలిపారు.

ఈ రాష్ట్ర ఈ పోటీలో శ్రీకాకుళం జిల్లా నుండి వ్యాయామ ఉపాధ్యాయురాలు డి.భవానీ మేనేజర్ గా వ్యవహరించగా, ఫెన్సింగ్ శిక్షకులు సతీష్ ,నవీన్ , గౌతమ్, రాహుల్ లు వ్యవహరించారు... జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారుల కు శ్రీకాకుళం జిల్లా పెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వైశ్యరాజు మోహన్ అభినందనలు తెలియజేశారు

## జీవవైవిధ్యాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపైనా ఉంది

**- ఆంధ్రప్రదేశ్ మత్స్యకార యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్**




విశాఖపట్నం : కేంద్ర మత్స్య సాంకేతిక సంస్థ (సీఎం అఫ్ ఆర్ ఐ) ఆధ్వర్యం లో ఈరోజు అంతరించిపోయే మత్స్య జాతుల సంరక్షణ కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మత్స్యకార యువజన సమాఖ్య అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ మాట్లాడుతూ అంతరించిపోయిన జాతులు సంరక్షించుకునే బాధ్యత అందరిపైనా ఉందని వన్యప్రాణి సంరక్షణ చట్టం మత్స్య జీవరాశులకు కూడా వర్తిస్తుంది, కాబట్టి వేటకు వెళ్లే మత్స్యకారులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఏవైతే జీవరాసుల వేటాడకూడదో వారికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పి ఈ సందర్భంగా కోరుతూ, మత్స్యకారులకు మరియు బోట్ వానరులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పి తెలియజేశారు. సొర్రలు(షార్క్) మరియు టేకులు(గిటార్ పిష్) మృదస్త జీవులని ఈ చేపలు గుడ్లు పెట్టవని, కేవలం పిల్లలు మాత్రమే పెడతాయి, కాబట్టి వీరి సంఖ్య చాలా తక్కువగా ఉంటుందని, ఇటువంటి మత్స్య జీవరాశులను వేట ఆడకూడదని సి. ఎం. ఐ .ఎఫ్ .ఆర్. ఐ) శాస్త్రజ్ఞులు డాక్టర్ ముక్తా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో శాస్త్రజ్ఞులుతో పాటు ఫిషర్ ఫోక్ ఫౌండేషన్ అధ్యక్షులు అర్జల దాసు, మరియు యువజన సమాఖ్య నాయకులు గుండు, ఆనంద్ చీరాల రాజు, మైలపల్లి ఆనంద్, కాసారపు అప్పల రాజేశ్వర్రావు, నక్కా రవికుమార్ ఇతరులు పాల్గొని సూచనలు, సలహాలు ఇచ్చారు.

## స్వచ్ఛంద సంస్థలను ఆదర్శప్రాయంగా తీసుకోవాలి..

**-- ఉత్తర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు**




అక్కయపాలెం : స్వచంద సంస్థలను ఆదర్శప్రాయంగా తీసుకొవాలని ఉత్తర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు పెర్కొన్నారు . ఈమేరకు జీవీఎంసీ 35 వ వార్డు పరిధి కైలాశపురం కస్తూరినగర్-1వద్ద మహాత్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాంతీయ నేత్ర వైద్యశాల సౌజన్యంతో మంగళవారం ఉదయం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంబించిన ఆయన ఫౌండేషన్ సభ్యులను అభినందించారు . ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ సమాజ సేవలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావలని కోరారు . వైద్య పరిక్షలు నిర్వహించుకున్న పలువురు వృద్దులు స్థానిక ప్రజలకు మందులు అందజేశారు. జాతిపిత మహాత్మా గాంధీ150 వ జయంతి ని పురష్కరించుకొని ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు మహాత్మా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ధానేష్ తెలియజేశారు . కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు , రాష్ట్ర కాపు సామాజిక వర్గం నాయకుడు తోట రాజీవ్ మహాత్మా ఫౌండేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గున్నారు .




## సోనీ ఆల్ఫా 7ఆర్ ఐవీ కెమెరా ఆవిష్కరణ

విశాఖపట్నం : ప్రశంసలు పొందిన ఆల్ఫా 7 ఆర్ సిరీస్ ఫుల్-ఫ్రేమ్ మిర్రర్ లెస్ కెమెరా లైనప్‌కు సోనీ ఇండియా తన తాజా చేరికను ప్రకటించింది. బహుముఖ, విశ్వసనీయ ఆల్ఫా 7R IV (మోడల్ ఐఎల్‌సిఇ-7ఆర్‌ఎం4). కొత్త ఆల్ఫా 7R IV అద్భుతమైన రిజల్యూషన్, విస్తార డైనమిక్ రేంజ్‌తో, అత్యుత్తమ ఫోకస్ పనితీరు, హై-స్పీడ్ నిరంతర షూటింగ్, దాని కంటే చాలా ఎక్కువ అంశంతో పాటుగా అద్భుతమైన ఇమేజ్ క్వాలిటీని అందించడానికి రూపొందించబడింది. మేము ఆవిష్కరణ నిరంతర అభివృద్ధి ప్రక్రియను విశ్వసిస్తున్నాం. ఇక్కడ మేము సరిహద్దులను దాటేస్తాం. డిజిటల్ కెమెరా ఎలా పని చేయగలదనే అంచనాలను పునర్నిర్వచించాం. అని సోనీ ఇండియా డిజిటల్ ఇమేజింగ్ విభాగం హెడ్ హిరోయుకి టోకునో అన్నారు. కొత్త ఆల్ఫా 7R IV అధిక ఫోటోగ్రాఫిక్‌ను నిర్ధారిస్తుంది హై-స్పీడ్ షూటింగ్, చాలా వేగంగా ఫోకస్ చేయడం, డిజైన్, కనెక్టివిటీ మరియు వినియోగానికి అప్‌గ్రేడ్‌ల యొక్క సుదీర్ఘ జాబితా వంటి అనుభవం, ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్‌లు, వీడియోగ్రాఫర్‌లు మరియు అన్ని కంటెంట్ స ృష్టికర్తలు వారు చూడగలిగే విధంగా మధుర క్షణాలను సంగ్రహించడానికి వీలు కల్పిస్తుంది.

## గాంధీ జయంతి వేడుకలు

భీమునిపట్నం: స్థానిక ఎస్.వి.ఎల్. ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి. గ్లోరీ దయాకుమారీ గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీ సిద్ధాంతాలు, స్వా తంత్ర్య ఉద్యమం లో ఆయన పోరాట శైలిని వివరించారు. నేటి తరం విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశ అభ్యున్నతి కి పాటు పడాలని సూచించారు.వ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.శామ్యూల్‌రాజు, వి.అప్పలనాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంపెనీ క్వార్టర్స్ అద్దెవే

భీమునిపట్నం: భీమిలి జోనల్ పరిధి చిట్టివలస జ్యూట్ క్వార్టర్స్ లో ఉన్న వారు అద్దెకు మాత్రమే ఉన్నారనీ, సొంత ఇల్లు కావనీ రికార్డు లో నమోదు చేయాలని కోరుతూ జోనల్ కమీషనర్ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి.జె.ఎం క్వార్టర్స్ లో నివసిస్తున్న వారికి ఎల్.ఇ.డి బల్బు ఆధారం చేసుకొని సొంత ఇల్లు గా రాసారనీ, అవి రద్దు చేసి అద్దెకు ఉన్నట్లు రాయాలనీ కోరారు. వారికి సొంత ఇండ్లు లేవని ,నిరుపేదలని తెలిపారు. ఈ విషయంను గ్రహించి అద్దె ఇల్లని రికార్డుల లో నమోదు చేయాలని జోనల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు కు వినతిపత్రం ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.అప్పలనాయుడు, నీలాతి రాము, డివిజన్ ప్రధానకార్యదర్శి రవ్వ నర్సింగరావు, కె.లక్ష్మి., కె.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నృత్య విజేతలకు బహుమతులు ప్రదానం



అనకాపల్లి : పట్టణంలో ప్రశాంతి నికేతన్ ఎంవివిఎస్ మూర్తి ఇంగ్లీషు మీడియం హైస్కూలులోల జరిగిన కూచిపూడి నృత్య పోటీలలో బహుమతులు పొందిన విద్యార్థినీలకు వైసీపీ నాయకులు దాడి రత్నాకర్ చేతులుమీదుగా జ్ఞాపికలు అందజేసారు. అబ్దుల్ కలాం సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల శ్రీరామ్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ సోలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు జరిగాయి. ఇందులో చేరిసీత, చైత్ర, నాన్సీ, వర్షిని, సాక్షి, భార్గవి, అశ్రిత, ప్రజాన్య, జాహ్నవీ, శ్రీహరిణి, దీక్షిత, లిఖిత, వర్షిణి, శరణ్యలు బహుమతులు పొందారు. వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బొడ్డేడ శివ, దాడి ఈశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్, కాండ్రేగుల సాయి, ఏ ప్రవీణ్, తదిరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంకితం వెంకట భానోజీరావు 129వ జయంతి ఉత్సవాలు



విశాఖపట్నం : స్థానిక మిస్సెస్ ఏవిఎన్ కళాశాల వ్యవస్థాపక వంశములో జన్మించిన శ్రీ అంకితం వెంకట భానోజీరావు యొక్క 129వ జయంతి ఉత్సవాలు ఏవిఎన్ కళాశాలలో ఘనంగా జరి గాయి. భానోజీరావు ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులుగా విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం నుంచి 1955 మరియు 1962 లలో గెలు పొందారు. 1932లో విజయవాడలో ఉన్న ఆంధ్ర విశ్వ విద్యా లయాన్ని విశాఖపట్నం తరలించి నప్పుడు ఆయన తన భూమిలో మూడోవంతు దానం చేసి తన దాతృత్వాన్ని చాటు కున్నారు. ఏ విధంగా కేజీహెచ్ కు కూడా స్థలాన్ని మరియు ధనాన్ని ఇచ్చి నిర్మాణానికి సాయపడ్డారు. తాటిపూడి జలాలను విశాఖ పట్నం తరలించాలని ఆలోచన ఆయనది, అని ప్రిన్సిపాల్ ఆచార్య డి.విజయ్ ప్రకాష్ తెలియజేశారు. కళాశాల ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రమణరావు మరియు హై స్కూల్ హెచ్ఎం వెంకట్రావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ మధుసూదన్, కృష్ణవేణి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి కెప్టెన్ డాక్టర్ ఎన్.రామకృష్ణ పర్య వేక్షణలో జరిగిన ఈ కార్యక్రమమునకు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారి అవతారంగా శ్రీ రాజరాజేశ్వరీదేవి





సబ్బవరం : సబ్బవరం మండలంలోని ప్రసిద్ధిచెందిన పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న దేవిపురం లోని సహస్రాక్ష శ్రీ రాజరాజేశ్వరీ దేవి పీఠం లో దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మంగళవారం 3వ రోజు మహంకాళి అమ్మవారిగా అలంకరణ చేసి భక్తులకు దర్శనం ఇచ్చినట్లు గురుపత్ని అన్నపూర్ణమ్మ తెలిపారు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ మహంకాళి అమ్మవారిని దర్శించడానికి వచ్చిన భక్తులు స్వహస్తాలతో క్షీరాభిషేకం చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే కాళీ హృదయం హోమం, పారాయణం నిర్వహించారు చుట్టుపక్క గ్రామాల నుండి భక్తులు కాక ఇతర రాష్ట్రం వచ్చిన ప్రముఖులు కలకత్తా నుండి కేసీ చటర్జీ ఫ్యామిలీ ఈ పూజలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు.సాయంత్రం ఐదు గంటలకి గాత్ర కచేరి శ్రీ బాల గణేష్ శిష్యులు బృందంచే నృత్య ప్రదర్శన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో విద్యా ట్రస్ట్ సభ్యులు భక్తులు తరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీజీ 150వ జయంతి సందర్భంగా కళాశాల విద్యార్థులకు పోస్టల్ పెయింటింగ్ పోటీలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం డిగ్రీ కళాశాల యన్.యస్.యస్ వారి ఆద్వర్యంలో మహాత్మా గాంధీ 150వ జన్మ దినోత్సమును పురస్కరించుకుని కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు పోస్టల్ పెయింటింగ్ పోటీలు నిర్వహించారు.ఇందులో మొదటి మరియు ద్వితీయ బహుమతులు పొందిన విద్యార్థులకు నేడు కళాశాల ప్రిన్సిపల్ చేతులు మీదుగా ప్రధానం చేయబడును.ఈ కార్యక్రమాలను యన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వెంకటరమణ,వై.అప్పారావులు నిర్వహించారు. నేడు కళాశాలలో పాటలు వకృత్వము మరియు గాంధీజీ నేటి యువతకు ఆదర్శ ప్రాయము అనే అంశముపై కార్యక్రమాలు జరుగుతాయి.

## ఎమ్మెల్యే రాకకోసం చెట్టుపల్లి గ్రామ సచివాలయం

### ఏర్పాట్లను సిద్ధం చేసిన కార్యదర్శి రమణ, సిబ్బంది



నర్సీపట్నం : గ్రామ సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు నర్సీపట్నం మండ లంలో చెట్టుపల్లి గ్రామ సచివాల యంకి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రారంభిం చేందుకు వస్తు న్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం విజయభాను ప్రతినిధితో మాట్లాడుతూ సమయా భావం వల్ల కేవలం ప్రారంభోత్సవంకే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరవుతారన్నారు. ఇక ఇప్పటికే డిఎల్‌పిఓ ఆర్ శిరీష రాణి, ఎంపీడీవో ఎన్.జయమాధవి, తహశీల్ధార్ శ్రీనివాసరావు, ఈఓపిఆర్డీ ప్రేమలీల తదితరులు గ్రామానికి వచ్చి జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. పచ్చదనం పరిశుభ్రతతో పాటు గ్రామాల్లో అందిస్తున్న మంచి నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా సచివాలయం లో అన్ని రకాల ఏర్పాట్లు చేశామని కార్యదర్శి రమణ తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణం కోసం రంగులు నామకరణ చిత్రపటాలు మార్చడం జరిగింది అన్నారు.

## అనకాపల్లి తహశీల్దార్‌ను సస్పెండ్ చేయాలి



అనకాపల్లి : అనకాపల్లి తహశీల్దార్‌ను సస్పెండ్‌ను చేయాలని ఏఐటియూసి డిమాండ్ చేసింది. ఈమేరకు ఆర్డీవో కార్యాలయం వద్ద మంగళవారం ఏఐటియూసి ఆద్వర్యంలో దర్నా నిర్వహించారు. ఈసందర్బంగా జిల్లా కార్యదర్శికోన లక్ష్మణ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకులు వై ఎన్ భద్రం, ను బ్రోకర్ అని నిందించి అవమానపరిచిన అనకాపల్లి తహశీల్దార్ ను సస్పెండ్ చేసి, ఎంక్వరి జరిపించి భేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. కార్యాలయ అధికారికి వినతిపత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ, అనకాపల్లి అధ్యక్షుడు శ్రీరామదాసు.అబ్బులు, పేయింటింగ్ సంఘం అధ్యక్షుడు దాడి. రామకృష్ణ మాట్లాడుతూ 28న శనివారం కుల, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు జారీ విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోందని వెంటనే నివారించాలని, విద్యార్థులు, గ్రామ సంచివాలయాల్లో ఉద్యోగులకు, ప్రభుత్వ పథకాలు లబ్దిదారులకు త్వరగతినే ఇవ్వాలనికోరుతూ స్థానిక తహశీల్దార్ ప్రసాద్‌ను కోరడం జరిగిందన్నారు. ఆ సమయంలో సీపీఐ పార్టీ నాయకులు, వై ఎన్. భద్రం ను బ్రోకర్ అని అవమాన పరిచి న తహశీల్దార్ ను తక్షణం సస్పెండ్ చేసి, పూర్తిస్థాయిలో ఎంక్వరి చేసి తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని, అలాగే బేషరతుగా భద్రం క్షమాపణ చెప్పాలని, లేకుంటే తేదీ 3-10-2019నుండి ఆర్డీవో కార్యాలయంవద్ద నిరాహారదీక్ష లు చేస్తామని హెచ్చరించారుస్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంనుండి ఆర్డీవో కార్యాలయంవరకు ప్రదర్శనగా నినాదాలు చేస్తూ వస్తారు. ఈ కార్యక్రమంలో బండారు. వెంకటేష్,అనిపై.సునీల్, నాని, ఏ. శంకర్, ముత్యాల.గణేష్, శివ, సతీష్, దుర్గ, రైతు సంఘం నాయకులు కొరిబిల్లి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

**స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయంలో జాతీయ రక్తదానం దినోత్సవం సందర్బంగా సర్వేజన ఐక్యవేదిక అధ్యక్షులు కోరిబిల్లి పరి ఆద్వర్యంలో రక్తధాన శిభిరాన్ని నిర్వహించారు. ఈశిభిరాన్ని స్థానిక ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ డాక్టర్ విష్నుమూర్తి ప్రారంభించారు. ఈశిభిరంలో రక్తధానం చేసిన వారిని ఎమ్మెల్యే అమర్‌నాథ్ డాక్టర్ విష్నుమూర్తి డిఎంఎన్‌హెచ్ఓ డాక్టర్ తిరుమలరావు, అడిషినల్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ నాయక్, డాక్టర్ పవన్, ఆసుపత్రి సూపరిడెంట్ జగన్మోహన్‌రావు అభినందించారు.**



## జీవీయంసీ 49వ వార్డులో ప్రజావేదిక



ప్రజావేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు

సింథియా: పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 49వ వార్డు రెడ్డివీధిలో ప్రజావేదికను నిర్వహించారు. స్థానిక ప్రజల సమస్యల పై వినతులను స్వీకరించారు. మంగళవారం నిర్వహించిన ఈ ప్రజావేదిక కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు మేలైన పాలన అందించడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని, ముఖ్యమంత్రి వైయస్ జగన్ తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు పాలవుతున్నారని వైకాపా ప్రభుత్వం పై ద్వజమెత్తారు. అనుభవం లేనివారికి పాలన అందిస్తే ఇలానే ఉంటుందన్నవిషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. గత తెదేపా ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇటువంటి సమస్యలు తలెత్తలేదని, నేడు ప్రజలు అన్ని విషయాలలో ఇబ్బందులుపడుతున్నారని ముఖ్యంగా కూలీపనులు చేసుకునే వారు, పేద వారు చాలా ఇబ్బందులకు లొనవుతున్నారని అన్నారు. స్థానిక సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేదిశగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి సోమేష్, జిల్లా నాయకులు కాకిపోలిరెడ్డి కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్లో మిట్ స్టీమ్ ప్రారంభం



భీమునిపట్నం: పాఠశాల విద్య బోధించిన పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాదని వాటికి బదులుగా విద్యార్థులకు వారి ఉత్సుకతను మరింత పెంచుకోవడానికి మరియు ఆవిష్కర్తలుగా మారడానికి అవకాశాలను కల్పించడం, అన్ని నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ పాఠశాలలు మసాచు సెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మిట్ స్టీమ్ ఛాలెంజ్ లో పాల్గొంటాయని, ఇక్కడ విద్యార్థులకు నేమిట్ జట్లు రూపొందించిన సవాళ్ల పై పని చేసే అవకాశం లభిస్తుందని. విశాఖపట్నంలో ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో, స్టీమ్ పై ప్రొగ్రామ్ ను మంగళవారం మిట్ స్టీమ్ ఛాలెంజ్ ను ప్రారంభించారు. ఈ మిట్ స్టీమ్ ఛాలెంజ్ కోసం ఈ సంవత్సరం థీమ్ రివీల్ చిత్రాల ద్వారా సైన్స్ కనుగొనడం బోస్టన్లోని మిట్ లో స్టీమ్ ఛాలెంజ్ ట్రైనర్స్ కోర్సుకు హాజరైన మిట్ స్టీమ్ ఛాలెంజ్ లీడ్ డాక్టర్ పల్లవి జోషి ఈ సందర్భంగా మాట్లాడుతూ,పాఠశాలలో ఈ అసాధారణ కార్యక్రమానికి చీఫ్ లీడ్. స్టీమ్ ఛాలెంజ్‌లో సమస్య పరిష్కారానికి ఇంటర్-డిసిప్లినరీ విధానానికి యువ విద్యార్థులను పరిచయం చేయడం యొక్క ప్రాముఖ్యతను అందిస్తాయని ఆమె పేర్కొన్నారు. 29 దేశాలు మరియు 66 పాఠశాలల్లో విస్తరించి ఉన్న నార్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ పాఠశాలల గ్లోబల్ సమ్మేళనంలో భాగంగా, ఓక్రిడ్జ్ విద్యా ర్థుల స్థాయిలోని అన్ని ఎన్ ఎ ఇ పాఠశాలల మధ్య వారి పరస్పర సాంస్కృతిక సామర్థ్యాన్ని పెంపొం దించడానికి ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. గ్లోబల్ క్యాంపస్ ప్రారంభించిన సందర్భంగా ప్రిన్సిపాల్ మిస్టర్ బిజు బేబీ మాట్లాడుతూ మన ప్రపంచం లో వయోజన జీవిత దశకు విద్యార్డులను సమాయత్తం చేయుట కొరకు విద్యార్థులకు సైన్స్ టెక్నాలజీ ,ఇంజినీరింగ్, ఆర్ట్ అండ్ మేథ్స్ యొక్క పరస్పరమైన క్రమ శిక్షణా పూరిత అబ్యాసం ద్వారా భవిష్యత్ పరిశోదనకు అవసరమైన బదిలీ నైపుణ్యతలను పిల్లలకు తెలియజేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ నళిన్ శ్రీవాత్సవ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలకు పుస్తకాలు పంపిణీ



అనకాపల్లి : అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాథ్ మాతృమూర్తి నాగమణి జన్మదినోత్సవ సందర్భంగా మంగళవారం పేద విద్యార్డులకు పుస్తకాల పంపిణీ జరిగింది. రాష్ట్రవైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యదర్సి పలక రవి ఆద్వర్యంలో అభిమానులు మింది గ్రామానికి వెళ్లి నాగమణికి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాద్ సమక్షంలో నాగమణి చేతులమీదుగా పుస్తకాల పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాడి రామకృష్ణ, మాదురి నాయుడు, విల్లూరి శివసూరి, పొలమరశెట్టి మురళీకృష్ణ, శతకగోపురం కుమార్, గొర్లి శివ, తదిరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు
# 10 వేల రూపాయలు జీవనభృతి చెల్లించాలి




సబ్బవరం : భవన నిర్మాణ కార్మికులకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు జీవన భృతి చెల్లించాలని సిఐటియు కార్యదర్శి వి.సత్యవతి భవన నిర్మాణ కార్మికుల అధ్యక్షులు గోపి సత్యం డిమాండ్ చేసారు. మండల కేంద్రంలోని మంగళవారం భవన కార్మికులు స్థానిక భవన నిర్మాణ కార్యాలయం నుండి తహాశీల్ధార్ కార్యాలయం వరకు ధర్నా చేసి సిఐటియు కార్యదర్శి వి.సత్యవతి, గోపి సత్యం, తహాశీల్ధార్ కె.రమాదేవి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ ప్రభుత్వం ఇసుక కొత్త పాలసీ విధానం వలన కార్మికులకు నాలుగు నెలలుగా పనులు లేక జీవనోపాధి పోయి, కార్మికుల పరిస్థితి కడు దుర్భరంగా చాలా హీనంగా ఉందని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో కార్మికులు పనులు లేక 30 లక్షలు మంది కార్మికులకు జీవనోపాధి పోయిందని...

సబ్బవరం మండలంలోని 10 వేల మంది జీవనోపాధి కోల్పోయారని కావున ప్రభుత్వం ప్రజలు సమస్యలు దృష్టిలో పెట్టుకుని కొత్త ఇసుక పాలసీ రద్దు చేసి ఇసుక గనులు రేవు నుండి వచ్చేటట్లు చేయాలని కోరారు. అన్ని మండలాల్లో ఇసుక రీచ్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఉపాధ్యక్షులు బి.వెంకటరమణ, జి.అప్పారావు, గొంప ముత్యాల నాయుడు (హైటెక్) పూడి అప్పలనాయుడు, బి.రాము, సిహెచ్.అప్పలనాయుడు, బొండా రమణ, జి.సత్తిబాబు, గౌరీష్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# ఆకర్షణీయంగా తయారైన వేములపూడి గ్రామ సచివాలయాలు
## నేడు ప్రజాప్రతినిధులు మండల అధికారులు ప్రారంభోత్సవం






నర్సీపట్నం : మండలంలో ఉన్న సచివాలయ ప్రారంభోత్సవాలు లో ఏర్పాటు చేసిన రెండు సచివాలయాలు ప్రత్యేక ఆక ర్షణగా నిలిచాయి. పచ్చదనంతో పాటు ప్రత్యేక ఆకర్షణ బోర్డును ఎల్ఈడి సైన్ బోర్డు ఏర్పాటు చేశారు. రెండు కాయలు సుమారు 24 మంది ఇది నూతన ఉద్యోగులు వచ్చి చేరనున్నారు. వీరందరికీ అవసరమైన ఫర్నిచర్‌ను ఏర్పాటు చేయ డంలో సచివాలయ పరిపాలన అధికారి దేవాడ సంజీవరావు నిమగ్నమయ్యారు. ఎంపీడీవో జయమాధవి ఆదేశాల మేరకు పనులు వేగవంతం చేస్తున్నామని ఆయన విజయభాను విలేకరికి తెలియజేశారు. రాష్ట్రంలో లక్షా నలభై వేల ఉద్యోగాలను సృష్టించి అదే మండలంలో ఉద్యోగాలు చేసే విధంగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి జనం నీరాజనాలు పడుతున్నారు. మండలానికి చెందిన వారే ఉద్యోగాల్లో ఉండడం వల్ల పరిపాలన సులువు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు



భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఇందులో జిల్లా న్యాయ స్వాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యస్.దామోదర రావు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి విజ్ఞానంతో పాటు పరిజ్ఞానం కలిగి ఉండటం చాలా అవసరమని అన్నారు.ఏ శాస్త్రమైనా మానవ మనుగడకు ఉపయోగ పడాలని, ముఖ్యంగా న్యాయ శాస్త్రం సామాన్య మానవుడి జీవన ప్రమా ణాలు పెంపొందించడానికి ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు.

కాబట్టి ప్రతి విద్యార్థి చదువుతోపాటు న్యాయ శాస్త్రం పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు టి.నాగభూషణ రావు, జె.వీరలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ పి.వి శ్రీనివాసరావు, మరియు కళాశాల సిబ్బంది అన్ని బ్రాంచీలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చినరాజప్ప జన్మదిన వేడుకలు



పెద్దాపురం : పెద్దాపురం నియోజకవర్గ శాసన సభ్యులు, మాజీ హోంమంత్రి, మాజీ ఉప ముఖ్య మంత్రివర్యులు అయిన నిమ్మకాయల చినరాజప్ప 67వ జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా జరిగినది. ఈ జన్మదిన కార్యక్రమానికి నియోజకవర్గం, మరియు పెద్దాపురం పట్టణం, సామర్లకోట పట్నం నుండి అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి చినరాజప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు, కార్యకర్తలు మరలా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావరడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా తన జన్మదిన వేడుకలకు వచ్చిన అభిమానులు, కార్యకర్తలను ఉద్ధేశించి చినరాజప్ప మాట్లాడుతూ తనను శాసనసభ్యునిగా రెండవసారి గెలిపించిన పెద్దాపురం నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉంటానని, నిత్యం నియోజకవర్గంలో ప్రతి గ్రామం తిరిగి, ప్రజలను స్వయంగా కలుసుకుంటానని, వారి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. తనను అభినందించడానికి వచ్చిన అభిమానులకు, కార్యకర్తలకు, ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## సెయింట్‌ఆన్స్ కళాశాల విశ్రాంతి గదులను ప్రారంభించిన హెచ్‌పిసియస్ ఇడి రతన్‌రాజ్



గాజువాక : సెయింట్ ఆన్స్ కళాశాలలో నూతనంగా నిర్మించిన విశ్రాంతి గదులను హెచ్‌పిసియల్ ఎడ్యూక్యూటివ్ డైరెక్టర్ వి.రతన్‌రాజు ప్రారంభించారు. పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల విద్యార్ధులకోసం, స్వచ్ఛత హి కార్యక్రమాన్ని పురస్కరించుకొని, సియస్ఆర్ కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.28.60వేల నిధులతో సెయింట్ ఆన్స్‌లో నూతనంగా నిర్మించిన విశ్రాంతి గదులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్‌పిసియల్ ఎడ్యూక్యూటివ్ డైరెక్టర్ వి.రతన్‌రాజు పాల్గొని మాట్లాడుతూ సెయింట్ ఆన్స్ కళాశాల యాజమాన్యం బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించి వారిఉన్నతికి పాటుపడుతుందని అన్నారు. ముఖ్యంగా కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, రెవ.ఇమాక్యూలేట్‌ల చేస్తున్న సేవలను కొనియాడారు. విద్య, వైద్య పర్యావరణ రంగాలకు అధిక ప్రాదాన్యతనిస్తూ పరిసరప్రాంత అభివృద్ధి, సంక్షేమానికి హెచ్‌పిసియల్ యాజమాన్యం కృషిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసియల్ అధికారులు, వై.శ్రీరాములు, యన్.రాజారావు, పిఆర్ఓ కాళీ,ఉపాధ్యాయులు, విధ్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అవంతీ కళాశాల విద్యార్ధులు కేఎన్స్ ఇండియా కంపెనీకి ఎంపిక



భీమునిపట్నం : తగరపువలస అవంతీ కళాశాల విద్యార్థులు ఈ సంవత్సరం సెప్టెంబర్ లో కేఎన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన ఉద్యోగ ఎంపిక పరీక్ష కు సంబందించి తెలుగు రాష్ట్రముల నుంచి నలుగురు ఎంపిక కాగా ఇద్దరు సి ఎస్ ఇ విద్యార్థులు ఎంపిక కావడం విశేషమని వీరికి సంవత్సరం కి 4.7 లక్షలు ఇస్తారని ప్లేస్ మెంట్ అదికారి డాక్టర్ ఇ రంజిత్ కుమార్ తేలియజేసారు. ఎంపిక అయిన విద్యార్థులను అవంతీ కళాశాల చైర్మన్ రాష్ట్ర పర్యాటక శాఖ మరియు యువజన శాఖ మంత్రి ముత్తం శెట్టి.శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ ఐ. శ్రావణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎం నందిష్, కళాశాల ప్రిన్సిపాల్ గణేష్, కళాశాల డైరెక్టర్లు ఎస్ వి రాఘవరావు, ఎ.చంద్రశేఖర్, పిఓ వై.శ్రవణ్ కుమార్ లు విద్యార్థులను అభినందించారు.

# గాయిత్రీదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన కన్యాకాపరమేశ్వరి
## అన్నసమారాధనకు విరాళాలు సమర్పించిన కమిటీ సభ్యులు



అమలాపురం,: స్దానిక మెయిన్‌రోడ్డులోని కన్యాకాపరమేశ్వరి ఆలయంలో దేవి మంగళవారం గాయత్రి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళలచే లలితా పారాయణం, అనంతరం అమ్మవారికి కుంకమఅర్చన మరియు అన్న సమారాధన నిర్వహించారు. ఈ అన్న సమారాధన కమిటీ సభ్యులు శింగంశెట్టి వెంకటరత్నం&సన్స్, పచ్చిగోళ్ళ నాగేశ్వర రావు&సన్స్, పెంజర్ల రంగారావు&సన్స్, విరాళాలు సమర్పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్యవైశ్యసంఘం అధ్యక్షులు కంచర్ల మాణిక్యాలరావు, కార్యదర్శి కంచర్ల బాబి, కోశాధికారి కంచర్ల చినభద్ర రావు, రాష్ట్ర ఆర్య వైశ్యమహాసభ మాజీ కార్యదర్శి కొల్లూరి చినబాబు పాల్గొన్నారు. వీరిని అమలాపురం ఆర్యవైశ్యసంఘం ఉత్సవకమిటి చైర్మన్ యెండూరి వెంకట్రామయ్య, నాగేశ్వరరావు అధ్యక్షులు నంబూరి మూర్తి బాబు, కార్యదర్శి వరదా సూరిబాబు, కోశాధికారి తటవర్తి బంగారం, నందిపాటి శ్రీను, శిగంశెట్టి నగేష్ పాల్గొన్నారు.

# మా వీధిలో మద్యం దుకాణాల వద్దంటూ మహిళలు ఆగ్రహం
## రోడ్డు మీద బైఠాయింపు పోలీసులు ఎక్సైజ్ అధికారులు బుజ్జగింపు



నర్సీపట్నం : మా వీధిలో మద్యం దుకాణాలు వద్దంటూ అయ్యన్న కాలనీ మహిళలు మద్యం షాపు ఆందోళన, ముట్టడి. సిబ్బందిని బైటకుపంపి షాప్ కు తాళాలు వేశారు. షాప్ బ్యానర్ ను చింపి రోడ్డుపై తగులబెట్టారు. ప్రభుత్వం కు వ్యతిరేకంగా మద్యం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ మద్యం దుకాణాల స్థాపన పై మహిళల ఆగ్రహం పెల్లుబుకుతోంది ఎక్సైజు శాఖ అధికారులు స్థానికులతో సంప్రదింపులు చేయకుండా ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాల వల్ల ఇటువంటి సమస్యలు తలెత్తాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలం లోని చెట్టుపల్లి గ్రామంలో ఉదయం నుంచి మహిళలంతా మద్యం షాపు నెలకొల్పుతున్న రోడ్డుపై బైఠాయించారు. రూరల్ షిఐ అప్పలనాయుడు ఎక్సైజ్ సిఐ సంతోష్ తదితరులు వారికి నచ్చజెప్పి చూశారు. అనంతరం 15 రోజుల్లో మరొక చోటకుమారుస్తామని హామీ ఇచ్చిన మీదట వారంతా ఆందోళన విరమించారు. వీరికి జనసేన నాయకులు సూర్య చంద్ర తదితరులు మద్దతు పలికారు. డిగ్రీ కళాశాల వెనుక భాగాన ఏర్పాటు చేస్తున్న షాపు వద్దకు కూడా మహిళలంతా ఆగ్రహించి షాపు ముందు ఆందోళనకు దిగారు.

డిగ్రీ కాలేజీ వద్ద ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. పరిస్థితి మారక పోతే ప్రభుత్వ అధికారులు తాము చేసే ఆందోళనకు బాధ్యత వహించాలని అన్నారు.

# ప్రతి విద్యార్థికీ కంటి పరీక్షలు నిర్వహించాలి : జెసి-2 ఎం.వి.సూర్యకళ



విశాఖపట్నం : ఈనెల 10వ తేదీ నుండి ప్రారంభమయ్యే వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించాలని జెసి2 ఎం. వి. సూర్య కళ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కార్యాలయంలో నిర్వహించిన డా. వైఎస్ఆర్ కంటి వెలుగు టాస్క్ ఫోర్స్ సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 5447 పాఠశాలల్లో చదువుతున్న 6 లక్షల 34 వేల మంది విద్యార్థులకు 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు మొదటి విడత కంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. తరువాత 31వ తేదీ వరకు రెండవ స్థాయి లో జరిగిన పరీక్షలను నిర్ధారించుకొని అవసరమైన పిల్లలకు కంటి అద్దములు ఇతర కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల అన్నింటిలో ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాలకు ఆశ కార్యకర్త, టీచర్, ఆరోగ్య కార్యకర్త కలిసి విద్యార్థుల యొక్క కంటి సమస్యలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్. తిరుపతిరావు మాట్లాడుతూ సిబ్బంది అందరికీ ఇప్పటికే శిక్షణ ఇవ్వడం జరిగిందని, కంటి వెలుగు నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.వి. సుధాకర్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. బి కే నాయక్, కంటి ఆసుపత్రి పర్యవేక్షకులు డా. నరసింహులు, జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వర రెడ్డి, ఐఎంఏ, ఏపీ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ ప్రతినిధులు, నర్సింగ్ కళాశాల యాజమాన్య సభ్యులు, కంటి ఆసుపత్రులు ప్రతినిధులు, స్వచ్ఛంద సేవాసంస్థల వారు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌కి వ్యతిరేకంగా అవంతీ కళాశాల విద్యార్ధులు ర్యాలీ




భీమునిపట్నం: తగరపువలస అవంతీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ విబాగం వారు 150 వ గాంధీ జయంతి సందర్భంగా ప్లాస్టిక్ వాడకాన్ని వ్యతిరేకిస్తూ తగరపువలస కూడలి నుంచి వై యస్ ఆర్ విగ్రహం వరకూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో ప్లాస్టిక్ కి వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎన్‌వి గణేష్, మరియు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ సభ్యులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన వచ్చే అనర్ధా లను తెలియజేసారు .దుకాణాలలో కూడా క్యారీ బ్యాగ్ లను కూడా నిషేదించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్లు ఎస్ వి రాఘవరావు, ఎ.చంద్రశేఖర్, ఎఓ వై.శ్రావణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇళ్ల మధ్యలో బ్రాందీషాప్ తొలగించాలి




అన్నవరం : .తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం గ్రామంలో రైల్వేస్టేషన్ రోడ్డు కి మెయిన్ రోడ్ కి సమీపంలో ఉన్న మద్యం షాప్ ను తొలగించాలని,అక్కడ సుమారు 200 మంది కుటుంబాలు నివసిస్తున్నారాని కావున ఆ ప్రాంతంలో బ్రాందీ షాప్ ఉండడం వల్ల చుట్టుపక్కల ఇళ్ల వాళ్ళు ఆ బ్రాందీ షాప్ నుదాటుకోని వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నారని,అలాగే ఆ బ్రాందీ షాప్ ఉన్న ప్రాంగణం నిత్యం ఏకాదశి మరియు పర్వ దినములలో అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించే పుర వీధుల్లో ఆ ప్రాంగణం ఒక్కటి కవడంవల్ల స్వామివారికి గ్రామో త్సవం నిర్వహించే రోజులో బ్రాందీ షాప్ ఉన్న ప్రాంతమంత అద్వాన్నంగా వుంటుందని దానివల్ల గ్రామోత్సవం జరిగే సమయంలో గ్రామస్తులు స్వామివారిని దర్శించుకొనుటకు వెళ్ళడానికి ఇబ్బంది పడు తున్నారని, గతంలో చాలామంది అధికారులకు ఫిర్యాదు చేశాము కానీ ఎవరూ పాటించుకోకపోగా గతంలో ఆ షాప్ నిర్వహించే ప్రైవేటు వ్యక్తులతో ప్రభుత్వ అధికారులు కలిసి ప్రజల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని అందుచేత మంగళవారం చుట్టుపక్కల ఉన్న ఇళ్లవాళ్ళు అందరూ మరియు స్థానిక రాజకీయ నాయకులు కలిసి ఇళ్ల మధ్యలో బ్రాందీ షాప్ వద్దు అన్ని మెయిన్ రోడ్డు పై వాహనాలను నిలిపేవేశారు. వాహనాలను నిలిఎ వేయడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.మాకు ఇళ్ల మధ్యలో బ్రాందీ షాప్ వద్దు అన్ని ధర్నా చేసి,ఇకనైనా ప్రభుత్వం పట్టించుకోవలని ప్రజలు వాపోయారు.ఈ కార్య క్రమంలో స్దానిక వైసీపీ నాయకులు శెట్టిబత్తుల.కుమార్ రాజా, కొండపల్లి. అప్పారావు, దడాల.సతీష్, బత్తుల.రవికుమార్, బిఎస్వీ.ప్రసాద్, తాటిపాక.క ృష్ణ, ఆర్లె.సూరిబాబు, బొబ్బిలి. వెంకన్న మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# 3,4 తేదీల్లో బ్యాంకుల ఋణ మేళా:ఆంధ్రాబ్యాంక్ సిజిఎం నాచారయ్య వెల్లడి




కాకినాడ: భారత ప్రభుత్వం ఆదేశాలు అనుసరించి బ్యాంకులు,ఆర్థిక సంస్థలు అందిస్తున్న సేవలు, ఋణ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఈనెల3,4తేదీల్లో ఖాతాదారుల సేవా మహోత్సవం, ఋణమేళా నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి కన్వీనర్,ఆంధ్రాబ్యాంక్ అమరావతి సర్కిల్ జనరల్ మేనేజర్ కె.వి.నాంచారయ్య పేర్కొన్నారు.కాకినాడ ఆంధ్రాబ్యాంక్ ప్రధాన శాఖలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచనల మేరకు ఖాతాదారుల ఆర్థిక అవసరతలు తీర్చేందుకు దేశ వ్యాప్తంగా 400జిల్లాలో 2దశల్లో నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా తొలిదశలో తూర్పుగోదావరి లీడ్ బ్యాంక్, ఆంధ్రాబ్యాంక్ ఆధ్వర్యంలో అన్ని బ్యాంకుల సహకారంతో రాజమహేంద్రవరం ఆనంకళా కేంద్రంలో ఈకార్యక్రమం జరుగుతుందని తెలిపారు. బ్యాంకులు అందించే అన్ని ఆర్థిక సేవలు, ఋణ పథకాలు, వివరిస్తామన్నారు.

ఖాతాదారుల అర్హత అనుసరించి ముద్ర,స్టాండ్ ఆఫ్ ఇండియా, పీఎంఈజిపి, గృహ, వస్తు,వాహన, వ్యవసాయ, చిన్న పరిశ్రమ ఋణాలు త్వరితగతిన మంజూరు చేయడానికి ఆదేశాలు జారీచేశామన్నారు. ఈఅవకాశం అర్హులైన ఖాతాదారులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా డీసీసీ కన్వీనర్ ఆంధ్రాబ్యాంక్ జోనల్ మేనేజర్ కె వి ఎస్ రామమోహన రావు,స్టేట్ బ్యాంక్ ఆర్ఎం.డి.రాజారామమోహనరావు, సిండికేట్ బ్యాంక్ ఆర్ఎం.టి వి కె మోహన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.షణ్ముఖరావు, జిల్లాలోని అన్ని బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 7న పోర్టు ఆవిర్భావ దినోత్సవం

## దేశ ఆర్థిక అభివృద్ధిలో విశాఖ పోర్ట్‌ది ప్రముఖ పాత్ర

విశాఖపట్నంః 1933 అక్టోబరు 7న విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్ తన కార్యకలాపాలను ప్రారంభించింది. గడచిన 86 ఏళ్లుగా దేశ ఆర్థిక అభివృద్ధిలో విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్ ఆవిర్భవించిన తరువాత విశాఖ కేంద్రంగా అనేక పరిశ్రమలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయి.

విశాఖపట్నం పోర్టు ట్రస్టు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ యేడాది అక్టోబర్ 7వ తేదీన పోర్ట్ పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోర్టు లో జరుగుతున్న కార్యకలాపాలను విద్యార్థులు మరియు విశాఖ వాసులు తెలుసుకునే విధంగా వారికి విశాఖపట్నం పోర్టు ట్రస్ట్‌ను సందర్శించే అవకాశాన్ని పోర్టు యాజమాన్యం కల్పిస్తోంది. అక్టోబర్ 6, 7 తేదీలలో పోర్టులో జరిగే కార్యకలాపాలను, ఎగుమతి, దిగుమతి అంశాలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు విశాఖ వాసులకు అవకాశం కల్పించారు.

పోర్టును సందర్శించాలి అనుకునేవారు 6, 7 తారీకులలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల లోపు బీచ్ రోడ్డు లోని ఫిషింగ్ హార్బర్ ఆర్చి వద్దకు వస్తే అక్కడ నుంచి పోర్టు యాజమాన్యం ఏర్పాటు చేసిన బస్సులో స్కూలు విద్యార్థులను మరియు విశాఖ వాసులను అవుటర్ హార్బర్‌లోని కంటైనర్ టెర్మినల్, ఐరన్ ఓర్ బర్త్ మరియు ఇన్నర్ హార్బర్‌లోని మహాత్మా గాంధీ డాక్స్ వద్దకు తీసుకు వెళ్లి, అక్కడినుంచి సెయింట్ అలోషియస్ హై స్కూల్ వద్దనున్న లైట్ హౌస్‌ను సందర్శించి, తిరిగి ఫిషింగ్ హార్బర్ వద్దకు వారిని చేర్చే విధంగా కార్యక్రమాన్ని రూపొందించారు.

నగర వాసులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని పోర్ట్‌లో జరిగే కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించాలని, విద్యార్థిని, విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్ డిప్యూటీ చైర్మన్ పి. ఎల్. హరనాథ్ ఆకాంక్షించారు.

పోర్టును వీక్షించాలను కొనేవారు ఈ క్రింది నెంబర్లను సంప్రదిస్తే ఈ కార్యక్రమానికి సంబంధించిన సమాచారం అంతా తెలుసుకునే అవకాశం ఉంటుందని అధికారులు వెల్లడించారు. కె. బాపిరాజు, డిప్యూటీ చీఫ్ లా ఆఫీసర్, 9666680708, సి.హెచ్ అవతారం నాయుడు, డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్, 9848025429, ఎండి ముస్తాక్, డాక్ ఇన్స్పెక్టర్, 9963790956.

# అమ్మవారికి లడ్డులతో ప్రత్యేక పూజ



బురుజుపేటః విశాఖ నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములలో భాగంగా నేటి ఉదయం శ్రీ అమ్మవారు ధైర్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ అమ్మవారికి లడ్డూలతో పూజ జరిగినది. అనంతరం శ్రీచక్ర నవవర్ణార్చన జరిగినది. ఈ అలంకరణ దాతలు చెల్ల అప్పలనరసింహం సీతారాం. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్ని దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపకమీషనర్ కార్యనిర్వాహణాధికారి ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తి, ధర్మకర్తలు వి. రామూర్తి, బి. సత్యరూపవాణి, పర్యవేక్షకులు ఎన్.వి.వి.ఎస్.ఎస్.ఏ.ఎన్. రాజు, పి. శ్రీనివాస్, ఏ. త్రిమూర్తులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం జి.కె.వి. కాంక్షిత కె.ఎస్. సంధ్యా, విశాఖపట్నం వారిచే క్లాసికల్ కర్నాటిక్ సంగీతం భక్తులను ఏంతగానో అలరించింది.

# నక్కపల్లిలో గ్రీన్ ఫీల్డ్ మేజర్ పోర్టు ఏర్పాటు చేయాలి

## సీఎంకు మాజీ మంత్రి దాడి లేఖ



అనకాపల్లి ... నక్కపల్లిలో షిప్‌యార్డ్‌తో కూడిన గ్రీన్ ఫీల్డ్ మేజర్ పోర్టు నెలకొల్పాలని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి విజ్ఞప్తిచేసారు. ఈమేరకు మంగళవారం ఆయన లేఖరాసారు. అలాగే ప్రధానమంత్రి, రాష్ట్రపతికి కూడా లేఖ రాసినట్లు చెప్పారు. వారు సానుకూలంగా స్పందించారన్నారు. స్థలాన్ని ఎంపిక చేసి, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియజేయాలని, పోర్టు నెలకొల్పేందుకు ఇప్పటికే సిద్ధమేనని ప్రధాన కార్యాలయం నుండి సమాదానం వచ్చిందన్నారు. ఐదు సంవత్సరాల పాటు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్ని ఉత్తరాలు రాసినా సమాధానం లేదన్నారు. కనీసం ఎకనాలెడ్జ్‌మెంట్ కూడా పంపలేదన్నారు. 2011 లో ఆంధ్రప్రదేశ్ పోర్టు నెలకొల్పడానికి ఐదువేల ఎకరాల స్థలాన్ని మూడు దపాలుగా కేటాయించాలని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖజిల్లా నక్కపల్లి, ప్రకాశం జిల్లా రామయ్యపట్నం, నెల్లూరులోని దుర్గరాజ పట్నంలను సూచించడం జరిగిందన్నారు. దీనిపై కేంద్ర షిపింగ్ శాఖ 2011 అక్టోబర్ 15న టెక్నికల్ కమిటీని నియమించిందన్నారు. కేంద్ర పోర్టు డవలప్‌మెంట్ సలహాదారు బి. పోయియామోజీ కన్వినర్‌గా ఐదుగురు సభ్యులతో ఏర్పడిన కమిటీ మూడు స్థలాలను పరిశీలించిందన్నారు. 2012 ఏప్రిల్‌లో రిపోర్టు కేంద్రానికి సమర్పించడం జరిగిందన్నారు. శ్రీహరికోటలో ఇస్రోకు సమీపంలో ఉన్నందున దుర్గ రాజపట్నం ప్రతిపాదనను నిరాకరించడం జరిగిందన్నారు. మిగిలిన రెండు ప్రాంతాలలో రామాయ పట్నంను ఎంపిక చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ం నిర్ణయం తీసుకుందన్నారు. అది కూడా అన్ని విదాల సానుకూలం కాబట్టి కేంద్రం ఆమోదించలేదన్నారు. దురదృష్టవశాత్తు నక్కపల్లిని పరిశీలించమని కేంద్ర కమిటీ సిఫార్స్ చేసినప్పటికీ గత ఏడు సంవత్సరాలలో గత ప్రభుత్వం నక్కపల్లిని పట్టించుకోలేదన్నారు. కేంద్రానికి తెలియజేయలేదన్నారు. వెనుకబడిన జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని నిబందన ఉన్నా పట్టించుకోలేదన్నారు. నక్కపల్లిలో నెవల్ బేస్ అభ్యంతరాన్ని తెలియజేసిందని రాంబిల్లిలో నిర్మాణంలో ఉన్న నేవల్ బేస్‌కు నక్కపల్లికి మద్య పది కిలోమీటర్లుదూరం ఉండడం వలన పోర్టు ఏర్పాటు ఇబ్బంది లేదన్నారు. ఇప్పటికైనా నక్కపల్లి ప్రతిపాదనను పరిశీలించాలని కోరారు. ముఖ్యమంత్రి ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. చంద్రబాబు చేయలేని పని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ చేయాలని కోరారు.

# రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు రెడ్ క్రాస్ పసిడి పతకం




కాకినాడ : రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సామాజికి సేవ కార్యక్రమాలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఇండియన్ రెడ్ క్రాస్ బంగారు పతకంతో సత్కరించారు. 2018-19 సం॥నకు గాను విజయవాడలో సోమవారం ఈపతకాన్ని ప్రధానం చేసారు.

ఈ కార్యక్రమంలో టిఎస్ఎల్. నరసింహా రెడ్డి ,(హెడ్-సపోర్టు సర్వీసెస్,) తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడు జరిపిన 10 అద్భుత పోరాటాలు..



***బ్రిటిష్ పాలన నుంచి భారతావని స్వేచ్ఛావాయువులు పీల్చుకోవడానికి ప్రధాన కారణం మహాత్మాగాంధీ. ఓ సామాన్యుడిలా జీవితాన్ని ప్రారంభించిన గాంధీ మహాత్ముడిగా మారిన తీరు అమోఘం. అహింస అనే ఆయుధంతో బ్రిటిషర్లను దేశం నుంచి తరిమికొట్టిన తీరు అద్భుతం. ఒక్క భారతావనిని మాత్రమే కాకుండా ప్రపంచం మొత్తానికి స్ఫూర్తిగా నిలిచిన మహోన్నత వ్యక్తి మన బాపూజీ. మహాత్మా గాంధీ 150వ జయంతి సందర్భంగా ఆయన సాధించిన పది అద్భుత విజయాలను ఓసారి గుర్తు తెచ్చుకుందాం.***

**1. దక్షిణాఫ్రికాలో జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం**

న్యాయవాద విద్యను అభ్యసించిన మహాత్మా గాంధీ 1893లో దక్షిణాఫ్రికా వెళ్లారు. అక్కడ జాతి వివక్షను ఎదుర్కొన్న గాంధీ.. వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు. ఆయన పోరాటం ఫలితంగా యూరోపియన్ యేతర ఓటర్లను అనర్హులుగా మార్చే బిల్లును నాటల్ అసెంబ్లీ ఆమోదించడం ఆలస్యమైంది. 1896లో ఈ బిల్లు ఆమోదం పొందింది. కానీ దక్షిణాఫ్రికాలోని ఆసియన్లకు గాంధీ నాయకుడయ్యారు.

**2. సత్యాగ్రహం**

ట్రాన్స్‌వాల్ ప్రావిన్స్‌లో ఉండే ఆసియాకు చెందిన పురుషులంతా వేలిముద్రలు ఇచ్చి, ఓ పాస్‌ను తప్పనిసరిగా తీసుకెళ్లేలా దక్షిణాఫ్రికాలో 1906లో చట్టం చేశారు. దీనికి నిరసనగా గాంధీ సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. నూతన చట్టాన్ని ఉల్లంఘించాలని, శిక్షలకైనా సిద్ధపడాలని భారతీయులకు గాంధీ పిలుపునిచ్చారు. భారతీయుల వివాహాలను గుర్తించడానికి ప్రభుత్వం నిరాకరించింది. వలస వచ్చిన భారతీయులపై పన్ను భారం మోపింది. దీంతో 1913 నాటికి గాంధీజీ సత్యాగ్రహాన్ని తీవ్రం చేశారు. ఏడేళ్లపాటు సత్యాగ్రహం సాగింది. దీంతో వేలాది మంది భారతీయులు జైలుకెళ్లారు. శాంతియుత నిరసన చేపడుతున్న వారిపై ప్రభుత్వం దాడులు చేయడంపై ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. దీంతో పన్నుల భారాన్ని తగ్గించిన ప్రభుత్వం భారతీయుల వివాహాలను గుర్తించింది. ట్రాన్స్‌వాల్ ప్రాంతంలో భారతీయులు స్వేచ్ఛగా తిరిగే అవకాశం కల్పించింది.

**3. చంపారన్ ఉద్యమం**

గాంధీజీ 1915లో దక్షిణాఫ్రికా నుంచి భారత్ తిరిగొచ్చాక బ్రిటిషర్లపై పోరాటాన్ని ప్రారంభించారు. బిహార్‌లోని చంపారన్ ప్రాంతంలో బ్రిటిష్ పాలకులు రైతులతో బలవంతంగా నీలిమందు సాగు చేయిస్తుండేవారు. దీన్ని రైతులు తక్కువ ధరకే విక్రయిస్తుండేవారు. కరవు పరిస్థితులు, పన్నుల భారం కారణంగా రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఈ సమస్యపై ద ృష్టి సారించిన గాంధీ.. 1917 ఏప్రిల్‌లో చంపారన్ చేరుకున్నారు. అహింసాయుత మార్గంలో పోరాటాన్ని ప్రారంభించారు. దీంతో బ్రిటిష్ భూస్వాములు వెనక్కి తగ్గారు. ఆ సమయంలో రైతులు గాంధీని మహాత్ముడిగా సంబోధించారు.

**4. ఖేడా సత్యాగ్రహం:**

గుజరాత్‌లోని ఖేడా జిల్లాలో 1918లో వరదలొచ్చాయి. దీంతో పంట దిగుబడి నాలుగోవంతుకు పడిపోయింది. కానీ బ్రిటిష్ ప్రభుత్వం పన్ను రాయితీకి నిరాకరించింది. దీంతో రైతులు శిస్తులు చెల్లించొద్దని గాంధీ, పటేల్ సూచించారు. శిస్తు కట్టకపోతే భూములను లాగేసుకుంటామని, ఆస్తులను స్వాధీనం చేసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. కొంత మంది ఆస్తులను స్వాధీనం చేసుకుంది కూడా. కానీ రైతులు గాంధీ బాటలోనే నడిచారు. దీంతో ఐదు నెలల తర్వాత ప్రభుత్వం దొగొచ్చింది. ఆ ఏడాది, మరుసటి ఏడాది శిస్తు మాఫీ చేసింది. స్వాధీనం చేసుకున్న భూములను రైతులకు అప్పగించింది.

**5. సహాయ నిరాకరణోద్యమం:**

1919 ఏప్రిల్ 13న జలియన్‌వాలా బాగ్ ఉదంతం చోటు చేసుకుంది. బ్రిటిష్ సైనికుల కాల్పుల్లో దాదాపు వెయ్యి మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి నిరసనగా గాంధీజీ సహాయ నిరాకరణోద్యమ్ని ప్రారంభించారు. స్వదేశీ వస్తువులే వాడాలని, విద్యాసంస్థలను, న్యాయస్థానాలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలకు రాజీనామాలు చేయాలన్నారు. బ్రిటిషర్లు ఇచ్చిన బిరుదులను త్యజించాలని సూచించారు. సహాయ నిరాకరణోద్యమం విజయవంతమైంది. 1922 ఫిబ్రవరిలో ముగ్గురు నిరసనకారులను పోలీసులు చంపేశారు. దీంతో ఆగ్రహోదక్తులైన ఆందోళనకారులు బ్రిటిష్ పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి 22 మందిని చంపేశారు. దీంతో ఈ ఘటన మరింత హింసకు దారి తీస్తుందనే భయంతో గాంధీజీ సహాయ నిరాకరణోద్యమాన్ని నిలిపేస్తున్నట్టుగా ప్రకటించారు.

**6. దండి యాత్ర**

భారతీయులు ఉప్పు సాగు చేయకుండా, విక్రయించకుండా బ్రిటిషర్లు చట్టం తెచ్చారు. ఉప్పుపై భారీగా పన్ను విధించారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా గాంధీజీ దండి యాత్రను చేపట్టారు. 1930 మార్చి 12 నుంచి ఏప్రిల్ 6 వరకు.. అహ్మదాబాద్ నుంచి దండి వరకు 388 కి.మీ. పాదయాత్ర చేపట్టారు. వేలాది మంది ప్జలు దండి యాత్రలో పాల్గొన్నారు. బ్రిటిషర్ల ఉప్పు చట్టాలను ఉల్లంఘించడంతో 80 వేల మంది భారతీయులను జైలుకు పంపారు. దండి యాత్రకు అంతర్జాతీయ మీడియాలో గుర్తింపు వచ్చింది. దీంతో భారత్‌కు స్వాతంత్ర్యం ఇవ్వాలనే వాదనకు బలం చేకూరింది.

**7. క్విట్ ఇండియా ఉద్యమం:**

1942 ఆగష్టు 8న గాంధీజీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించారు. బ్రిటిష్ పాలనకు ముగింపు పలకాలని పిలుపునిచ్చారు. డూ ఆర్ డై అని ఆయన ప్రజానీకానికి పిలుపునిచ్చారు. గాంధీ ప్రసంగం జాతీయ నాయకుల్లో స్ఫూర్తి నింపింది. దేశమంతటా ఎక్కడికక్కడ ఆందోళనలు నిర్వహించారు. లక్ష మందికిపైగా అరెస్ట్ చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ సెగను అనుభవించిన బ్రిటిష్ పాలకులు తాము ఇంకెంతో కాలం భారత్‌ను పాలించడం కుదరదనే అభిప్రాయానికి వచ్చారు. రెండో ప్రపంచ యుద్ధం ముగింపు దశలో ఉందనగా భారత్‌కు స్వాతంత్ర్యం ఇస్తామనే సంకేతాలిచ్చారు. దీంతో గాంధీజీ తన పిలుపును వెనక్కి తీసుకున్నారు. ప్రభుత్వం అరెస్ట్ చేసిన లక్ష మందిని విడుదల చేసింది.





**8. స్వాతంత్ర్య పోరాటంలో ముందుండి..**


భారత స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుండి నడిపిన గాంధీ జాతిపితగా గుర్తింపు పొందారు. ఆయన పోరాటం వల్లే 1947 ఆగష్టు 15న భారతావని స్వేఛ్ఛా వాయువులు పీల్చుకుంది. కానీ బ్రిటిషర్లు దేశాన్ని భారత్, పాకిస్థాన్‌గా విభజించారు. దీంతో హింస చోటు చేసుకుంది. హింసాత్మక ఘటనల్లో 20 లక్షల మంది వరకు ప్రజలు మరణించారు. దీంతో గాంధీజీ శాంతికి పిలుపునిచ్చారు. ఆయన లేకపోతే మరింతగా ప్రాణ నష్టం వాటిల్లేదే.

**9. అంటరానితనంపై పోరాటం**

గాంధీజీ బ్రిటిషర్లతోనే కాదు భారత్‌లోని సామాజిక సమస్యలపై కూడా పోరాటం చేశారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. మహిళా సాధికారత కోసం క ృషి చేశారు. బాల్యవివాహాలను నిరసించారు. వితంతులను హింసించడాన్ని, బురా? విధానాన్ని ఆయన నిరసించారు. అనేక పోరాటాల్లో మహిళలకు భాగస్వామ్యం కల్పించారు.

**10. ఖిలాఫత్ ఉద్యమం**

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఖలిఫా భద్రత గురించి ముస్లింల్లో ఆందోళన వ్యక్తమైంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. గాంధీజీ ఆలిండియా ముస్లిం కాన్ఫరెన్స్ అధికార ప్రతినిధి అయ్యారు. ఖిలాఫత్ ఉద్యమానికి మద్దతుగా దక్షిణాఫ్రికాలో ఉండగా తనకు వచ్చిన పురస్కారాలను వెనక్కి ఇచ్చారు. ఖిలాఫత్ ఉద్యమంలో తాను పోషించిన పాత్ర కారణంగా గాంధీజీ అనతి కాలంలోనే జాతీయ నేతగా గుర్తింపు పొందారు.



నూతన విద్యా విధానంపై

# యువత సూచనలు అందించాలి

- ఏకీకృత విద్యను ప్రోత్సహించాలి
- వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి




ఆంధ్ర విశ్వకళాపరిషత్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యా విధానం ముసాయిదాపై యువత, విద్యావంతులు విలువైన సూచనలు అందించాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ రాజనీతిశాస్త్ర విభాగంలో సెంటర్ ఫర్ సోషల్ ఎక్స్‌క్లూజన్ ఇంక్లూజివ్ పాలసీ స్టడీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక రోజు సదస్సు 'ఈజ్ ద డ్రాఫ్ట్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ఇంక్లూజివ్ ? ' ను ఆయన ప్రారంభించి, ప్రసంగించారు. నేటి సాంకేతిక యుగంలో మార్పు ఎంతో అవసరమన్నారు. ఏకీకృత విద్యను అందించే విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాలని, ఇంటిగ్రేటెడ్ విద్య తదితర అంశాలపై విస్తృత చర్చజరగాల్సిన అవసరం ఉందన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులకు విభిన్న కోర్సులను చదివే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు సైతం సైన్స్, ఆర్ట్స్ కోర్సులను అభ్యశించవచ్చున్నారు. తద్వారా వారు 20 అదనపు క్రెడిట్ పాయింట్లు సాధించడం వీలవుతుందన్నారు. వీరికి బిటెక్ హానర్స్ సర్టిఫికేట్‌ను ప్రధానం చేస్తామన్నారు. ఏపి నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంలో ఏయూలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిలిం డెవలప్‌మెంట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

అనుబంధ కళాశాలకు స్వయం ప్రతిపత్తిని అందించే ప్రతిపాదనను తాము స్వాగితిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి ఉన్నత విద్య కమీషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. పాఠశాలలు, కళాశాలలపై పర్యవేక్షణ, నియంత్రణ వ్యవస్థ సాధ్యపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అమ్మఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలు రాష్ట్ర విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తున్నాయన్నారు. వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

కేంద్రం సంచాలకులు ఆచార్య పి.డి సత్యపాల్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం ముసాయిదా రూపకల్పన కమిటీలో ఆచార్యులకు, ఉపాధ్యాయులకు స్థానం కల్పించక పోవడం విచారకరమన్నారు.విధానాల రూపకల్పనలో రాజకీయ ప్రభావం కనిపిస్తోందన్నారు. బ్రిటీష్ విద్యా విధానానికి పోలిన విధంగా ప్రస్తుత ముసాయిదా దర్శనమిస్తోందన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణ మాట్లాడుతూ పీజీ స్థాయిలో ఆంగ్ల భాషలో బోధన ఎంతో అవసరమాన్నరు. నూతన విద్యా విధానం విద్యార్థులకు ఉపాధిని కల్పించే విధంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఆన్న వర్సిటీ ఆచార్యులు హెూస్మీన్ తిలగర్, ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటి ఏపి శాఖ రాష్ట్ర కార్యదర్శి ఎస్.గోవింద రాజులు తదితరులు ప్రసంగించారు. అనంతరం అతిధులను వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు.

# సచివాలయాలతో విప్లవాత్మక మార్పులు

నేటి నుండి నామమాత్ర ప్రారంభం .. సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు

మౌలిక సదుపాయాలతో పూర్తి చేసుకుని జనవరి 1 నుండి పూర్తి స్థాయిలో పని

వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి





విశాఖపట్నం: గ్రామ వార్డు సచివాలయాలతో గ్రామాలలో విప్లవాత్మకమైన మార్పులు రానున్నాయని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు అక్టోబరు 2న ప్రారంభం కానున్నాయని డిసెంబరు నాటికి పూర్తి మౌళిక సదుపాయాలతో జనవరి 1 నుండి పూర్తి స్థాయిలో పని చేస్తూ 500 సేవలను అందిస్తాయి అన్నారు. మంగళవారం ఉదయం ఆయన జిల్లా కలెక్టర్‌లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

స్పందన కార్యక్రమం మరింత పక్కాగా, సమర్ధ వంతంగా నిర్వహించుటకు అక్టోబరు 16 నుండి 30 నాటికి సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు ఉంటాయన్నారు. గ్రామాల్లో సోషల్ ఆడిట్ జరగాలన్నారు.

అక్టోబరు 4న సొంత ఆటో, 5 టాక్సీ కలిగిన వారికి ఆర్థిక సహాయం, రాష్ట్ర స్థాయి కార్యక్రమం ఏలూరులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని మూలంగా రాష్ట్రంలో 1.72 లక్షల మందికి సహాయం అందుతుందన్నారు

గ్రామ, వార్డు సచివాలయాలకు ఎంపికైన వాలంటీర్ల ఖాళీలను అక్టోబర్ 15 నాటికి భర్తీ చేయాలని ఆదేశించారు

అక్టోబరు 10 నుండి జరిగే కంటి వెలుగు కార్యక్రమంలో ప్రైవేటు విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులను కూడా నేత్ర పరీక్షలు చేయాలని, ప్రతీ విద్యార్థిని పరీక్షించాలన్నారు.

వాలంటీర్లను ఉపయోగించు కుని పౌష్టికాహారం లోపం గల చిన్నారులు, తల్లులను అక్టోబరు నెలాఖరు నాటికి గుర్తించాలని ఆదేశించారు.

ప్రతి నెల వయోవృద్ధులకు ప్రత్యేక స్పందన కార్యక్రమానికి యోచన చేస్తున్నట్లు తెలిపారు. ఉగాది నాటికి ఇళ్ళ పట్టాల పంపిణీకి చర్యలు చేపట్టాలన్నారు.

అవసరమైన గ్రామాల్లో భూసేకరణకు దృష్టి సారించాలని,ఇళ్ల పట్టా పంపిణీ మాత్రమే కాదు. స్థలాన్ని చూపించాలన్నారు. మహిళల పేరుతో స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయిస్తామన్నారు. రైతు భరోసా కార్యక్రమంలో లబ్దిదారుల జాబితాను అక్టోబర్ 5న గ్రామాల్లో ప్రదర్శన చేసి, 8న తుది జాబితా సిద్ధం చేయాలి.

అందుబాటులో ఉన్న ఇసుక రీచ్‌లు అన్నీ ప్రారంభం కావాలి. కిలోమీటరుకు రూ.4.90 కు రవాణా చేయుటకు ముందుకు వస్తే వారికి అవకాశం కల్పించాలి.జాయింట్ కలెక్టర్ ఏపీఎండిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా జిల్లాలో వ్యవహరిస్తారు.వివిధ కార్పొరేషన్ ల క్రింద రుణాలు పొందిన యువతతో ఇసుక రవాణాకు వాహనాలు పెట్టించే ఏర్పాటు చేయాలి.

ఇసుక విధానంలో ఎక్కడైనా రాజకీయ జోక్యం ఉంటే చర్యలు తీసుకోవాలని ఎస్పీలను ఆదేశించారు. పోలీసులు పూర్తి స్వేచ్ఛతో విధులు నిర్వహించాలి అన్నారు. రాష్ట్రంలో ఇసుక కొరత ఉంది. ఇతర రాష్ట్రాలకు తరలిపోకుండా పర్యవేక్షణ చేయాలి.

వీడియో కాన్ఫరెన్స్‌లో విశాఖపట్నం నుంచి జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, పోలీస్ కమిషనర్ ఆర్. కే. మీనా, జాయింట్ కలెక్టర్ ఎల్. శివశంకర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ సీతా మహాలక్ష్మి, వ్యవసాయ శాఖ జెడి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పీవీ సింధుతో పృథ్వీ షా ప్రాక్టీస్..!

హైదరాబాద్: టీమ్ఇండియా యువ క్రికెటర్ పృథ్వీ షా కొత్తగా ప్రాక్టీస్ చేయనున్నాడు. భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధుతో కలిసి హైదరాబాద్‌లో సాధన చేయాలని నిర్ణయించుకున్నాడు. ఫుట్‌వర్క్ మెరుగుపరచుకునేందుకు వృత్తి విలువలు పెంపొందించుకునేందుకు షా ఈ నిర్ణయం తీసుకున్నాడు. నిషేధిత ఉత్ప్రేరకాలు తీసుకున్నందుకు 19ఏండ్ల ముంబై క్రికెటర్ ప్రస్తుతం నిషేధం ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. నవంబర్ 15తో అతనిపై విధించిన నిషేధం తొలగిపోనుంది. ఈ నేపథ్యంలోనే అతడు సౌతాఫ్రికా, బంగ్లాదేశ్‌తో సిరీస్‌లకు దూరమయ్యాడు. ఓవరాల్ ఫిట్‌నెస్‌తో పాటు అత్యుత్తమ ఫీల్డర్‌గా మారేందుకు షా కొత్తగా కసరత్తులు చేసేందుకు సిద్ధమైనట్లు షా సన్నిహితుడొకరు తెలిపారు. మైదానంలో షా అంత చురుగ్గా కదల్లేకపోవడంతో చాలా సార్లు విమర్శలు కూడా ఎదుర్కొన్నాడు. ఈ నేపథ్యంలో ఆ వైఫల్యాన్ని అధిగమించేందుకు బెస్ట్ ఫీల్డర్‌గా నిలవాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. తాను వర్కవుట్స్ ఎలా చేస్తానో తెలిపే వీడియోను ఇటీవల సింధు సోషల్‌మీడియాలో పోస్ట్ చేసిన వీడియో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే.

## ప్లాస్టిక్ వ్యర్థాలపై గీతం ఎన్ఎస్ఎస్ చైతన్య ర్యాలీ




సాగర్‌నగర్: ప్రమాదకర ప్లాస్టిక్‌ను రోజువారి వినియోగంలో తగ్గించాలని, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి కలిగే హనిని తెలియజేస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం చైతన్య ర్యాలీని నిర్వహించారు. ర్యాలీని గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ తో పర్యావరణ వినాశనం, తగ్గించుకోవాలి ప్లాస్టిక్ వాడకం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఎ.శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు.







## శ్రీ కాత్యాయని అమ్మవారిగా శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారు



పెందుర్తి: విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి మరియు ఉత్తరపీఠాధిపతి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి ఆశీస్సులతో 2వ రోజు కూడా విశాఖ శ్రీ శారదాపీఠ ప్రాంగణంలో గల శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా శరన్నవరాత్రి మహూత్సవాలు గురువందనంతో ప్రారంభమైనవి. ముందుగా గోపూజ, గణపతి పూజ, పుణ్యహవాచన కార్యక్రమాలను పూజ్య స్వామి ప్రారంభించారు. మండపారాధనాది కార్యక్రమాలు కూడా శాస్త్రోక్తంగా పండితులు నిర్వహించారు.

అనంతరం శ్రీ స్వామివారు శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారికి విశేషాభిషేకం నిర్వహించారు. అలాగే మంగళవారం ఉదయం చండీహూమం, శ్రీచక్రారర్చన అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారు శ్రీ కాత్యాయని అమ్మవారిగా భక్తులను అనుగ్రహించారు. సాయంత్రం వందలాది మంది మహిళలు కుంకుమ పూజలలో పాల్గొన్నారు. అనంతరం పూజ్యస్వామివారు అమ్మవారికి ఏకదశహారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో తిరుమల తిరుమతి ట్రస్టు సభ్యులు ఎన్. సుబ్బారావుతో పాటుగా పీఠం ట్రస్టీలు డి.నరసింహారెడ్డి మరియు రొబ్బి శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే అశేషంగా తరలి వచ్చిన భక్తుల తీర్థప్రసాదాలు స్వీకరించారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com